TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 125 | ఎడిటర్ : ఎం. రమేష్ | శుక్రవారం, ఏప్రిల్ 5, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



రాజకీయ నాయకులకు ముచ్చెమటలు



# రా రెత్తిస్తున్న ఎండలు

- పీపుల్స్ మోటివేషన్ న్యూస్, హైదరాబాద్


ఎండలు తారెత్తిస్తున్నాయి. ఎన్నికల సమయం కావడంతో ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా భయపడుతున్నారు. ఈ ఎండాకాలం బయటపడేదెలా అని ఆలోచిస్తున్నారు. ప్రచారానికి వేకువ జామునే వెళు తున్నా మధ్యాహ్నం అయితే గానీ రరావడం కుదరడం లేదు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు మండు వేసవిని తలపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో పగటి ఉ ష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. వడగాడ్పుల తీవ్రత పెరిగింది. మరో నాలుగు రోజుల పాటు ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతవారణ శాఖ అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 11 నుంచి సాయం త్రం 3గంటల వరకూ చిన్న పిల్లలు, వృద్ధులు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచిస్తున్నారు. వ్యవసాయ రంగంలో ప్రత్యేకించి ఆరుబయట పంట పొలాల్లో పనిచేసే రైతులు, రైతు కూలీ లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు వేడిగాలుల కారణంగా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉం దని, వ్యవసాయ పనులు ఉదయం 11లోపు ముగించాలని, అదేవిధంగా తిరిగి సాయంత్రం మూడుతర్వాత కొనసాగించుకోవచ్చని సూచిస్తున్నారు.

7

## జగన్‌కు మరోఛాన్స్ లేదు

- ఇక నో చాన్స్ అంటూ ప్రచారం
- పాలకొల్లులో నేటి చంద్రబాబు రోడ్‌షోకు ఏర్పాట్లు

5



## మంచిచేసే మనకు... మోసం చేసే బాబుకు మధ్య యుద్ధం

- మన భవిష్యత్ నిర్ణయించే ఎన్నికలు
- కేవలం ఎమ్మెల్యేలు, ఎంపిలను ఎన్నుకోవడం కాదు
- మనలను మనం గెలపించుకునేందుకు సిద్ధం కావాలి
- చారిత్రక విజయానికి సిద్ధం కండి
- నాయుడుపేట మేమంతా సిద్ధం సభలో జగన్ పిలుపు



5


## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో


నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746


## బెంగాల్ అకృత్యాలను బిజెపి మాత్రమే నిలవరించగలదు

- కూచ్‌బెహార్‌లో ప్రధాని మోడీ

కోల్‌కతా, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):



బెంగాల్‌లో మహిళలపై జరిగే దారుణాలు భారతీయ జనతా పార్టీ మాత్రమే నిలువరించగలదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని జైలుకు తరలిస్తామని తేల్చి చెప్పారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ బిజీగా ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లో గల కూచ్ బెహర్‌లో గురువారం నాడు ప్రచారం చేశారు. మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సందేశ్ ఖాళి ఘటనను ప్రధాని మోదీ ఉదహరించారు. నిందితుడిని కాపాడేందుకు దీదీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నం చేసిందని విరుచుకుపడ్డారు. 'ముందుగా మమతా బెనర్జీకి కృతజ్ఞతలు. 2019లో తాను ఇదే గ్రౌండ్‌కు వచ్చాను. ఆ సమయంలో గ్రౌండ్ మధ్యలో మమతా బెనర్జీ నిర్మాణం చేపట్టారు. దీదీ చేసిన పనికి ప్రజలు కచ్చితంగా సమాధానం ఇస్తారు. ఈ రోజు అలా చేయలేదు. మిమ్మల్ని అందరిని కలిసే అవకాశం కలిగింది. ఎలాంటి అడ్డంకులు సృష్టించనందుకు బెంగాల్ ప్రభుత్వానికి ధన్యవాదాలు అని' ప్రధాని మోదీ సెటైర్లు వేశారు. 'దేశానికి 21వ శతాబ్దం కీలకమైంది. దేశం అభివృద్ధి చెందితే పశ్చిమ బెంగాల్ దానంతట అదే డెవలప్ అవుతోంది. పేదరికాన్ని పారదోలుతామని కాంగ్రెస్ పార్టీ ఏళ్ల నుంచి నినాదాలు ఇస్తుంది. గత పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి విముక్తి కలిగించాం. చిత్తశుద్ధితో, నిజాయితీతో తమ ప్రభుత్వం పనిచేసింది. బెంగాల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని భావించాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదు. మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తే బీజేపీకి మంచి పేరు వస్తుందని మమతా బెనర్జీ భావించారు అని' ప్రధాని మోదీ మండిపడ్డారు.

## రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

- అభినందించిన ఖర్గే తదితర నేతలు

రాజ్యసభ సభ్యురాలిగా సోనియా గాంధీ ప్రమాణం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌కడ ప్రమాణం చేయించారు. ఇన్నాళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పకున్నారు. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నారు.

- న్యూఢిల్లీ, పీపుల్స్ మోటివేషన్

7




## ఆంధ్రప్రదేశ్ ఓపన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

A.P. OPEN SCHOOL SOCIETY

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

### DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# కాంగ్రెస్‌కు తుక్కుగూడ సెంటిమెంట్ !

గత ఎన్నికల్లో విజయఢంకా మోగించిన కాంగ్రెస్ పార్టీకి సెంటిమెంట్ పట్టుకుంది. అదే తుక్కుగూడ. గత ఎన్నికల్లో తుక్కుగూడా నుంచే కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రకటించింది. ఆరు గ్యారెంటీలను సోనియాతో ప్రకటించారు. ఇది బాగా కలసి వచ్చింది. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ తెలంగాణలో అధికారం హస్తగతం చేసుకుంది. దివంగత వైఎస హయాంలో చేవెళ్ల సెంటిమెంట్ ఉండేది. ఆయన ఏ పనిచేసినా అక్కడినుంచే మొదలు పెట్టారు. చేవెళ్ల నుంచే పాదయాత్ర చేసి విజయం సాధించారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు తుక్కుగూడ బాగా కలసివచ్చింది. అందుకేనేమో మరోమారు పార్లమెంట్ ఎన్నికల ముందు ఇక్కడి నుంచే కాంగ్రెస్ ఎన్నికల సభ నిర్వహించింది. దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే ఎన్నికల శంఖారావం ఊదాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఇక్కడే జాతీయస్థాయి మేనిఫెస్టో విడుదల చేయబోతున్నారు. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని పదేళ్ల ఎన్డీఏ పాలనకు చరమగీతం పాడాలనే కృతనిశ్చయం తో ఉంది. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను తెలంగాణ గడ్డమీద, అదీ శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ సెంటిమెట్‌ను బాగా నమ్ముకున్న కాంగ్రెస ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్న ధీమా తో ఉన్నారు. ఇదే జరిగితే తెలంగాణ కాంగ్రెస్‌కు కూడా కలసివచ్చే అంశంగానే చూడాలి. ఈ నెల 6వ తేదీన తుక్కుగూడలో 'జనజాతర' పేరిట నిర్వహించే భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో పాటు తాము అధికారంలోకి వస్తే అమలు చేయనున్న అయిదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రకటించనుంది. అందుకే సిఎం రేవంత్ సహా మంత్రులు తుక్కుగూడా ఏర్పాట్లపై దృష్టి సారించారు. తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జన జాతర బహిరంగ సభను కాంగ్రెస్ నిర్వహించనుంది. మైదానం పక్కనే వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలం అందుబాటులో ఉంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పాలనసాగిస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను కాంగ్రెస్ అమలు చేస్తోంది. అన్ని వర్గాలకు సంక్షేమం అందజేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెబుతోంది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో జనజాతర సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్నిగ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికే తుక్కుగూడ జన జాతర సభ ప్రాంగణాన్నిసందర్శించి సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వాసనసభ ఎన్నికలకు తుక్కుగూడ నుంచే ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సమరశంఖం పూరించింది. తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబరు 17న తుక్కుగూడలో విజయభేరి పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించింది. విజయభేరి వేదిక మీద నుంచే సోనియగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఆమె ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని సెంటిమెంట్ గా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమకు కలిసివచ్చిన తుక్కుగూడ నుంచే లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. తుక్కుగూడ వేదికగా నిర్వహించిన విజయభేరి సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని కుండబద్దలు కొట్టి చెప్పారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ప్రజలంతా ఆహ్వానితులేనని ప్రకటించారు. అవే మాటలను ఆయన ఎన్నికల ప్రచారంలో పదే పదే పునరుద్ఘాటించారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. డిసెంబరు 9కి రెండు రోజులు ముందే ఏడో తేదీన రేవంత్ రెడ్డి సర్కార్ కొలువుదీరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తుక్కుగూడ వేదికగానే.. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఢిల్లీ రాంలీలా మైదాన్‌లో జూన్ 9 న ఎర్రకోటపై జెండా ఎగురవేస్తామని ప్రకటించనున్నట్లు సమాచారం. శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన ప్రతి మాట ప్రజల్లో బలమైన ముద్ర వేయడంతో పాటు నిజమవడంతో ఇప్పుడు ఆయన చేసే ప్రకటనలపై ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అందుకే తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ ఎన్నికల సమరశంఖం పూరించబోతోంది. ఇక్కడే దేశానికి పలు హామీలు ఇవ్వనుంది. మోడీ నాయకత్వంలో దేశం ఎలా దెబ్బతిన్నదీ వివరించబోతున్నది. కాంగ్రెస్ వస్తే ఏమేం మంచి పనులు చేస్తారో కూడా ప్రకటించబోతున్నది. మోడీని ఎందుకు దూరం పెట్టాలో కూడా వివరించబోతున్నది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంతవరకు ఈ ఎన్నికలు జీవనమరణ సమస్య లాంటివి. ఈ ఎన్నికల్లో ఓటమి పాలయితే ఇక మోడీని ఆపడం కష్టమే గాకుండా నిలవరించలేమని కాంగ్రెస్ పార్టీకి తెలుసు. అందుకే ఈ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ఇండియా కూటమి కలసి ప ఓటో చేస్తోంది. సీట్ల షేరింగ్‌లో కూడా కాంగ్రెస్ కొంత పట్టువిడుపులతో ముందుకు సాగుతోంది. రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే తుక్కుగూడను ప్రచారానికి ఎంచుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక తదితరలుఉ సమావేశానికి వస్తారు. దక్షిణాదిలో పట్టు సాధించాలని చూస్తున్న బిజెపికి లేదా మోడీకి చెక్క పెట్టేందుకే ఇక్కడ సభను నిర్వహించాలన్న ఆలోచన కూడా ఉండివుంటుంది. మొత్తంగా తుక్కుగూడ కలసివస్తుందా లేదా అన్నది చూడాలి.

# అందరిచూపు చీపురుపల్లిపైనే

- అందరిచూపు చీపురుపల్లిపైనే
- బొత్సను ఢీకొంటున్న కళా
- ఎవరు గెలుస్తారన్న దానిపై ఆసక్తి



**విజయనగరం, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

అందరి చూపు విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం పైనే ఉంది. ఇక్కడ మంత్రి బొత్స సత్యనారాయణ పోటీలో ఉండడం, ఆయనకు టిడిపి మాజీ అధ్యక్షుడు కిమిడి కళా వెంకట్రావు పోటీ నివ్వడంతో రసవత్తరంగా మారింది.ఒకరు సీనియర్ పొలిటిషియన్, ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. మరొకరు పాలిటిక్స్‌లో సీనియర్ కావడంతో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడుగా పనిచేసిన అనుభవం ఉన్నవారు. వీరిద్దరి మధ్య పోరు జిల్లాలోనే కాదు రాష్ట్ర రాజకీయాల్లోనూ ఆసక్తిగానే మారింది. అక్కడ అధికార, ప్రతిపక్షాలకు ఎవరి ఓటు బ్యాంక్ వారికుంటుంది. ఎవరి రాజకీయాలూ వారివే. హాట్‌హాట్ గా రాజకీయాలు సాగుతున్న ఆ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల పోరు మరింత రసవత్తరంగా మారనుంది. చీపురుపల్లి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఉన్న నియోజకవర్గం. ఇక్కడ మొదటి నుండి టీడీపీ, వైసీపీ నువ్వా ? నేనా అన్నట్లు ఉంటాయి. పోటీలో ఎవరు ఉన్నా పార్టీ ఓటు బ్యాంక్ మాత్రం ఏ పార్టీ ఓటు బ్యాంక్ ఆ పార్టీకి పదిలంగా ఉంటుంది. ఇక్కడ అధికార వైసీపీ నుండి సీనియర్ పొలిటీషియన్, మంత్రి బొత్స సత్యనారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నియోజకవర్గం నుండి ఈయన మూడోసారి ఎన్నికయ్యారు. నియోజకవర్గంలో బలమైన నేత. 1999 లో ఎంపీగా ఎన్నికైన బొత్స, ఆ తరువాత 2004లో చీపురుపల్లి నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అప్పటినుండి ఈ నియోజకవర్గాన్ని తనకు పెట్టనికోటగా మార్చుకున్నారు. బొత్స 2004లో ఇక్కడ నుండి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత నుండి తన వ్యక్తిగత ఇమేజ్ పెంచుకుంటూ, తనకంటూ ఒక బలమైన సొంత ఓటు బ్యాంకును క్రియేట్ చేసుకోగలిగారు.ఇక ఇక్కడ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నుండి మాజీ మంత్రి, మాజీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళా వెంకట్రావు బరిలో దిగుతున్నారు. 1983 లో టీడీపీ నుండి తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన కిమిడి కళా వెంకట్రావు శ్రీకాకుళం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. ఉనుకూరు, ఎచ్చెర్ల నియోజకవర్గాల నుండి ఇప్పటివరకు ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి రాజ్యసభ సభ్యుడిగా, టీటీడీ చైర్మన్‌గా పనిచేశారు. ఇప్పటివరకు శ్రీకాకుళం జిల్లా నుండి రాజకీయాలు నెరపిన కళా వెంకట్రావు తొలిసారి విజయనగరం జిల్లా చీపురుపల్లి నుండి బొత్స సత్యనారాయణపై బరిలో దిగనున్నారు. ఇద్దరు రాజకీయ ఉద్దండులు పోటీకి దిగడం ఇప్పుడు ఆసక్తిగా మారింది. అయితే ఇక్కడ వైసీపీ నుండి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జడ్పి ఛైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిన్న శ్రీను ఈ నియోజకవర్గం నుండే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్‌గా చిన్న శ్రీను కొనసాగుతున్నారు. చిన్న శ్రీను ప్రధానంగా ఈ నియోజకవర్గం పైనే ఫోకస్ పెడుతుంటాడు.. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సర్వీస్ ఇస్తుంటాడు. నియోజక వర్గంలో ఏ కార్యకలాపాలు అయినా ఈయన ముందుండి నడిపిస్తాడు. చిన్న శ్రీను నియోజకవర్గంపై బాగా గ్రిప్ ఉన్న నేత. అలాగే ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కూడా స్థానికుడు కావడం, గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి నేతల వరకు మంచి సంబంధాలు ఉండటం వైసీపీకి కలిసొస్తున్న మరో అంశం.. అలా స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి బొత్స, ఎంపీ బెల్లాన, జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను ముగ్గురు నియోజకవర్గ క్యాడర్‌ను ఏకతాటిపై నడిపిస్తూ వైసీపీకి ఇక్కడ కంచుకోటగా మార్చారు..రెండు లక్షల మంది ఓటర్లు ఉండే ఈ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో కాపు సామాజికవర్గానికి చెందిన వారు ఉంటారు. ఇక్కడ అభ్యర్థుల గెలుపోటములు ఈ సామాజికవర్గ ఓటర్లే నిర్దేశిస్తారు. అయితే ఇక్కడ నుండి పోటీ చేసే అభ్యర్థులు ఇరువురు కాపు సామాజికవర్గానికి చెందిన వారే కావడంతో కులాల ప్రస్తావన అంతగా రాదనే చెప్పాలి. అంతేకాకుండా ఈ నియోజకవర్గం ఆవిర్భావం నుండి టీడీపీకి కంచుకోట. పటిష్టమైన ఓటు బ్యాంక్ కలిగిన పార్టీగా చెప్పుకోవచ్చు. 1994, 1999లో ఇక్కడ నుండి కుల బలం లేని కమ్మ సామాజికవర్గానికి చెందిన గద్దె బాబురావు గెలిచారు. అలాగే, 2004, 2009 లో బొత్స చేతిలో గ్దదె బాబురావు స్వల్ప మెజారిటీతోనే ఓటమి పాలయ్యారు. అయితే 2004 తరువాత బొత్స చీపురుపల్లి నియోజకవర్గంలో తన హవా పెంచుకుంటూ వస్తున్నారు. రాష్ట్ర మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడుగా ఉండగా నియోజకవర్గంలో ఓ వైపు చిన్న శ్రీను, మరోవైపు బొత్స సతీమణి బొత్స ఝాన్సీ ఎంపిగా నియోజక వర్గానికి విస్తృత సేవలు అందించారు.. 2014 నాటికి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ తుడిచిపెట్టుకు పోతే కాంగ్రెస్ నుండి చీపురుపల్లి లో పోటీ చేసిన బొత్సకు సుమారు నలభై రెండు వేల పైచిలుకు ఓట్లు సాధించి రికార్డు సృష్టించారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి బొత్స, వైసీపీ నుండి బెల్లాన చంద్రశేఖర్, టీడీపీ నుండి కిమిడి మృణాళిని పోటీ చేయగా ముక్కోణపు పోటీలో టీడీపీ అభ్యర్థి మృణాళిని గెలిచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019లో బొత్స వైసీపీ నుండి పోటీ చేయగా కిమిడి మృణాళిని కుమారుడు కిమిడి నాగార్జున టీడీపీ నుండి పోటీ చేసి బొత్స చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో చీపురుపల్లికి చెందిన ఎంపి అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్ కూడా కావడంతో వైసీపీ ఓట్లు చీలకపోవడంతో పాటు అంతా ఏకతాటిపై నడిచి ఎన్నికలు చేయడంతో బొత్స గెలుపు నల్లేరు మీద నడక అయ్యింది.. అయితే ఇప్పుడు మరోసారి మంత్రి బొత్స సత్యనారాయణ ఎన్నికల బరిలో ఉండగా టీడీపీ నుండి కొత్తగా కిమిడి కళా వెంకట్రావు బరిలో ఉన్నారు. అయితే ఇక్కడ టీడీపీ ఇంచార్జిగా కిమిడి నాగార్జున కొనసాగుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కిమిడి నాగార్జునకు టిక్కెట్ దక్కలేదు. 2019 ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలైన కిమిడి నాగార్జున అప్పటి నుండి నియోజకవర్గంలోనే ఉంటూ స్థానిక క్యాడర్‌తో పాటు ప్రజలతో మమేకమై రాజకీయాలు చేశారు. అయితే ఆఖరి క్షణంలో కిమిడి నాగార్జునను ప్రక్కనబెట్టి కళా వెంకట్రావుకు టిక్కెట్ ఇచ్చింది అధిష్టానం. దీంతో కిమిడి నాగార్జున తీవ్ర మనస్తాపంతో ఉన్నారు. పలు ఆందోళనలు, నిరసనల రూపంలో తెలియజేశారు. నాగార్జునకు టిక్కెట్ ఇవ్వాలని క్యాడర్ సైతం పట్టుబట్టింది. నాగార్జున కూడా అంతే స్థాయిలో పార్టీపై, కిమిడి కళా వెంకటరావుపై విరుచుకుపడుతున్నారు. తమ సొంత పెద నాన్న అయినా వెనక్కి తగ్గేది లేదని హెచ్చరిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో చీపురుపల్లి నుండి ఇద్దరు రాజకీయ ఉద్దండులు పోటీచేస్తున్న నేపద్యంలో ఈ నియోజకవర్గం పైనే ఇప్పుడు అందరి చూపులు ఉన్నాయని చెప్పాలి.

# నల్లగొండలో త్రిముఖ పోరు

- గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్
- మరోమారు విజయంపై దృష్టి పెట్టిన హస్తం పార్టీ

**నల్గొండ, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

నల్లగొండ పార్లమెంటుపై ప్రధాన రాజకీయ పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఆయా ప్రధాన పార్టీలు ముమ్మర కసరత్తు అనంతరం అభ్యర్థులను ప్రకటించాయి. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ గట్టి పట్టుదలతో ఉంది. గతంలో ఇక్కడి నుంచి ఉత్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట మినహా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జెండా పాతింది. ఈ క్రమంలో ఎలాగైనా కాంగ్రెస్‌ను ఢీకొని సత్తా చాటాలని కమలం, గులాబీ పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. నియోజకవర్గాల వారీగా ఆయా పార్టీల అంతర్గత సమావేశాలతో అభ్యర్థులు తమ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. నల్గొండలో పాగా వేసేందుకు ప్రధాన పార్టీలు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నాయి. గెలుపు కోసం అధికార, విపక్షాలు వ్యూహారచనల్లో మునిగి తేలుతున్నాయి.గతంలో మాదిరిగానే ఎంపి ఎన్నికల్లో అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత కలసి వస్తుందని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తమ సిట్టింగ్ పార్లమెంటు స్థానాన్ని నిలబెట్టుకునేందుకు హస్తం పార్టీ నేతలు వ్యూహారచన చేస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో తండ్రి జానారెడ్డి, రఘువీర్ రెడ్డి సోదరుడైన నాగార్జునసాగర్ కాంగ్రెస్ నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి సైతం ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. పార్లమెంటు పరిధిలోని సీనియర్లయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మిగతా ఎంఎల్ఎలంతా కలసి తన కుమారుడు రఘువీర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని జానారెడ్డి కోరినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయా నియోజకవర్గాల పరిధిలో ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో 5 లక్షల మెజార్టీ లక్షంగా పని చేయాలని సీనియర్ నాయకుడు జానారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 1952లో నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ ఏర్పాటు తర్వాత మొదట్లో కమ్యూనిస్టులు గెలవగా ఆ తరువాత ఓసారి టిడిపి, అనంతరం కాంగ్రెస్ అభ్యర్థుల హవా కొనసాగింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 వేల 682 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్‌లకు గాను బిఆర్ఎస్ నుండి ఆరుగురు ఎంఎల్ఎలు గెలవగా, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ ఒక్కరే గెలిచారు. అయినప్పటికీ ఎంఎల్ఎగా గెలిచిన ఉత్తమ్ నల్గొండ ఎంపిగా పోటీ చేసి విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెంగ్మెంట్‌లకుగాను ఆరు సెగ్మెంట్‌లలో ఎంఎల్ఎ గెలవగా, ఒక్క సెంగ్మెంట్‌లో మాత్రమే బిఆర్ఎస్ విజయం సాధించింది. ఇదిలా వుంటే బిజెపి సైతం సంప్రదాయానికి భిన్నంగా హుజూర్‌నగర్ బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ శానంపూడి సైదిరెడ్డికి పార్టీ కండువా కప్పి నల్గొండ ఎంపి అభ్యర్థిగా ప్రకటించింది.ఈ అనూహ్య ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సైదిరెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో కాంగ్రెస్ సీనియర్ నేత, పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ ఎంపిగా ఎన్నియ్యారు. దీంతో ఆయన తన హుజూర్‌నగర్ ఎంఎల్ఎ సీటుకు రాజీనామా చేయడంతో వచ్చిన ఉప ఎన్నికలో అదే పార్టీ నుంచి ఉత్తమ్ సతీమణి పద్మావతి రెడ్డిని బరిలో నిలిపారు. అయితే గులాబీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దాదాపు 44 వేల మెజార్టీతో పద్మావతి రెడ్డిపై గెలుపొంది రికార్డు సృష్టించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా ఓటమి చెందిన శానంపూడి సైదిరెడ్డిని బిజెపిలోకి ఆహ్వానించిన మరుచటిరోజే ఆయనకు నల్గొండ ఎంపి టికెట్ ప్రకటించారు. అయితే పార్టీ పెద్దల జోక్యంతో సైదిరెడ్డి పార్టీలోని అందరు నేతలను కలుపుకొని వెళ్ళడమే కాకుండా నల్గొండ మేనిఫెస్టోను రూపొందించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన గులాబీ పార్టీకి కీలకమైన పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయడానికి ముఖ్యమైన నాయకులందరూ ముఖం చాటేస్తున్నారు. కాగా, మాజీ ఎంఎల్ఎ కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డి ఎన్నికల బరిలో దిగేందుకు ముందుకు వచ్చారు. అంతకుముందు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా సొంత పార్టీ నేతలే తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆయన వెనక్కి తగ్గారు. తరువాత మాజీ ఎంఎల్‌సి తేరా చిన్నపరెడ్డి పేరు వినిపించినా లిక్కర్ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అరెస్టు సహా ఇతర రాజకీయ పరిణామాలతో ఆయన ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ప్రస్తుతం తేరా చిన్నపరెడ్డి బిజెపి వైపు చూస్తున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే కంచర్ల కృష్ణారెడ్డిని నల్గొండ ఎంపి అభ్యర్థిగా గులాబీ అధినేత కెసిఆర్ ప్రకటించారు. 2022లో మునుగోడు ఉప ఎన్నికలో, ఆ తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు టికెట్ కోసం కంచర్ల కృష్ణా రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. అప్పటి రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఆయనకు టికెట్ దక్కలేదు. మొత్తానికి నల్గొండ పార్లమెంటు అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని ప్ర కటించడంతో ఇకపై ముఖ్య కార్యకర్తల సమావేశాలు సహా నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలతో ముందుకెళ్లాలని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి.

## వేర్వేరు రోడ్డు ప్రమాదల్లో నలుగురు మృతి

**అమరావతి, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):** ఏపీలోని పలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. అల్లూరి జిల్లా పాడేరు ఘాట్‌రోడ్‌లో నిన్న రాత్రి ప్రమాదవశాత్తు బొలెరో వాహనం లోయలోకి దూసుకెళ్లింది . ఘటనాస్థలంలో బాలిక మృతి చెందగా మరొకరు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో 25 మందికి తీవ్రగాయాలు కావడంతో వారిని పాడేరు ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా ఒడిశాకు చెందిన కూలీలుగా గుర్తించారు. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం లంకపల్లి వద్ద జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. జాతీయ రహదారిపై తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని ఢీకొట్టగా బైక్‌పై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే చనిపోయారు. మృతులు చల్లపల్లి మండలం పచ్చర్లంక గ్రామానికి చెందినవారిగా గుర్తించారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । ఏప్రిల్ । 5 । 2024


## డోన్ నియోజకవర్గంలో జోరు మీదున్న సైకిల్...
# స్పీడ్ తగ్గుతున్న ఫ్యాన్




- పట్టణంలోని అతి ఎక్కువ ఓట్లున్న సామాజిక వర్గం నాయకుని చేరిక
- రెండు పర్యాయములు మున్సిపల్ కౌన్సిలర్ గా, మున్సిపల్ వైస్ చైర్మన్ గా చెసిన రాజకీయ కుటుంబం
- జన సముద్రమైన కొట్రికే ప్రతి అడుగు హరికిషన్ అన్నతోనే అడుగులో అడుగు వేసిన యువత
- డోన్‌లో సైకిల్ ఎక్కుతున్న నాయకులు.. వారి కార్యకర్తలు
- నియోజకవర్గంలో ఆర్థిక శాఖ మంత్రి పార్టీకి బిగ్ షాక్ తగలనుందా...

**డోన్, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొట్రికే హరికిషన్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి మాజీ రైల్వే శాఖ మంత్రి టీడీపీ డోన్ అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీ గూటికి చేరారు.కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. హరికిషన్తో పాటుగా దాదాపు 500 కుటుంబాలు పార్టీ కండువాకప్పుకున్నారు. అందరికీ తెలుగు సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ జై సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఎంతో మంచి పేరుసంపాదించుకున్నటువంటి కుటుంబం నుంచి హరికిషన్ రావడం ఎంతో సంతోషమని అన్నారు. హరి కిషన్ నాయకులకు రాబోయే ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చారు. మే నెలలో జరిగే ఎన్నికలకు కోట్రికే హరికృష్ణ ద్వారా 3000 ఓట్లు రావాలి అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని డోన్ టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జయ సూర్య ప్రకాష్ రెడ్డి జోష్యం చెప్పారు. కోట్ల కుటుంబం 45 ఏళ్ల రాజకీయంలో ఉన్న వివిధ పదవులు అనుభవించి నీతి నిజాయితీ నిబద్ధతతో పనిచేశానని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చామని చెప్పారు. పోలీస్ స్టేషన్ ని అడ్డాగా పెట్టుకొని రాజకీయ ప్రత్యర్థుల మీద తప్పుడు కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడుని విమర్శిస్తే సూర్యుడి మీద ఉమ్మి వేసినట్లేనని అది తిరిగి వారి పైన పడుతుందని అన్నారు. మే 13న తర్వాత ప్రభుత్వం ఏర్పడుతుందని ఏదో ఒక పదవిలో ఉంటారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక చెప్పిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్రికే ఫణిరాజ్, కేశన్నగౌడ్, మురళీకృష్ణగౌడ్, మన్నె చిన్న నాగిరెడ్డి, వలసల రామకృష్ణ, సలీంద్ర శ్రీనివాసులు, జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి, బిజెపి నాయకులు దామోదర్ నాయుడు, కేసి మద్దిలేటి హరీష్, పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి

- అంబేద్కర్ సెంటర్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన మాదిగ సంఘాలు



**భద్రాచలం, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):**

అంబేద్కర్ సెంటర్ భద్రాచలం నందు మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ ఇతర మాదిగ సంఘాల ఆధ్వర్యంలో మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతామని నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్, మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు మాదిగ లు మాట్లాడుతూ.. మాదిగలను అవమానించిన కాంగ్రెస్ పార్టీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తామని, పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే,రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని, ఎస్సీల్లో జనాభాలో 20% గల మాలలకు రెండు సీట్లు కేటాయించి, ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి ఎస్సీ జనాభాలో 75% ~ల మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల మద్దతుతోనే నేను ఈ స్థాయికి ఎదిగిన అని,నా సొంత కులం నన్ను పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో వెన్నంటి ఉన్నరని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల తిరుపతి మాదిగ ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొట్టేసాయి మాదిగ, ఇప్పడపల్లి సతీష్ మాదిగ, ఎమ్మెస్పీ నాయకులు చిన్న బేరి మనీ , మేడ్చల్ లక్ష్మణ, గడ్డం బాబుఇసంపల్లి ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి 100 కుటుంబాలు చేరికలు

**నంద్యాల/రుద్రవరం, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**



రుద్రవరం మండలం ఆర్.కొత్త పల్లె గ్రామం కి చెందిన గంధం విష్ణు వర్ధన్ రెడ్డి,గంధం సురేంద్ర రెడ్డి,బండి వెంకట స్వామి రెడ్డి, పెద్ద నరసింహ రెడ్డి,బండి కేశల్ రెడ్డి, ఎద్దుల వెంకటేశ్వర్లు, గోవిందప్ప మరియు వీరి అనుచర వర్గం 10 కుటుంబాలు భూమా విఖ్యత్ రెడ్డి, భార్గవ్ రామ్ గారి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన భూమా విఖ్యత్ రెడ్డి గారు ,భార్గవ్ రామ్ గారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ తోఫా కిట్స్ పంపిణీ




**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

ఇస్లాం ధర్మం లో ప్రతి మనిషి 5 పూటలా నమాజ్ పాఠించి, రమజాన్ మాసంలో ఉపవాసదీక్షను పాఠిస్తూ, తను సంపాదించిన సంపద లో నూటికి 2రూపాయల ప్రకారం జకాత్ రూపం లో పేదలకు పంపిణీ చేయాలి, మరియు డబ్బులు ఉంటే హాజ్ చేయాలి. మానవుడు విటినిపాటిస్తు జీవనం గడపాలి. ఇందులో భాగంగా నే ఈ రోజు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పేదలకు రమజాన్ శుభాకాంక్షలు తెలుపుతు, వారికి కావలసిన నిత్య అవసర సరుకులు పంపిణీ చేయడం జరిగందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు హాజీ బడేసాబ్, మైనార్టీ కు ఎల్లపుడూ మేము సేవ చెయ్యటానికి సిద్దంగా ఉన్నామని, ఎవరికైనా సమస్యలు వస్తే మా దృష్టికి తీసుకువస్తే మేము వాళ్ళ సమస్యలను పరిష్కరించి వాళ్లకు తగిన న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఉసేన్ సాహెబ్, సెక్రటరీ నజీర్, ట్రెజరర్ కె. రఫిక్, ఇస్మాయిల్, చంద్ బాషా, బడేసాబ్, మరియు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్లాత్ స్టోర్ నీ ప్రారంభించిన రాణా



**నెక్కొండ, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

నెక్కొండ మండలంలోని చర్చి కాంప్లెక్స్ లో గల బిజెపి నాయకులు నాయిని అశోక్ నూతన స్నిగ్ధ పటేల్ క్లాత్ స్టోర్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు డా..గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిజెపి నెక్కొండ మండల అధ్యక్షుడు సొంటి రెడ్డి వేణుగోపాల్, మండల ఇంచార్జ్ గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు రామారావు, కందుకూరి వెంకన్న, వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ %ద% మహబూబాబాద్ ఇంచార్జ్ శ్రీరంగం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో కెసిఆర్ కుటుంబాన్ని విచారించాలి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రమైన అంశమని, ఇది రాజకీయ స్వప్రయోజనాలకు వాడుకున్న కెసిఆర్‌పై చర్యలు తసీఉకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఇది అషామాషీ కేసు కాదని.. కక్ష సాధింపు చర్యేనని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేలా బీఆర్ఎస్ వ్యవహరించిందని మండిపడ్డారు. పౌరుల హక్కులకు బీఆర్ఎస్ భంగం కలిగించదన్నారు. రాజకీయపరమైన లబ్ది కోసమే ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. దుబ్బాక, మునుగోడు బైపోల్ టైమ్ లో కూడా ట్యాపింగ్ జరిగిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. పారిశ్రామికవేత్తలు, ప్రముఖల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు. ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసి డబ్బులు వసూల్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరగాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఆంశంపై మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులోనుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈసీ రూల్స్ ను కేసీఆర్ బ్రేక్ చేశారని ఆరోపించారు. దీనిపై ఈసీ బాధ్యత కూడా ఉందన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని కోర్టు కూడా సుమోటోగా స్వీకరించాలన్నారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ఎజెండాగా పెట్టుకుందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఒక

## ఈనెల 10వ తేదీన హోరాహోరీగా బండలాగుడు పోటీలు



**పాణ్యం, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలం ఎస్ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా బుధవారం ఆరు పల్లవి భాగం పెద్ద బండ బండలాగుడు పోటీలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ పోటీలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు వరుసగా మొదటి బహుమతి రూ. 50,000 , రెండవ బహుమతి 40,000, మూడవ బహుమతి 30,000, నాలుగో బహుమతి 25,000 చొప్పున దాతల సహకారంతో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్




**డోన్, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణంలో ఇద్దరు యువకులు గంజాయిసేవిస్తూ విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు డోన్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ వారి సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ మేరకు శ్రీరామ్నగర్ కు చెందిన ఇద్దరి యువకులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒక కేజీ 100 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్కు పంపించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్సై శరత్ కుమార్ రెడ్డి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# లోక్ సత్తా పార్టీ ఆఫీస్ లో ఎనిమిది మంది పేకాటరాయులు అరెస్టు



**దేవనకొండ: ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రంలో గవర్నమెంట్ ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా లోక్ సత్తా పార్టీ ఆఫీస్ లో రెండవ అంతస్తు లో పేకాట జూదం ఆడుతుండగా 03.04.2024 వ తేది న మద్యాహ్నము సుమారు 3.15 గంటల కాలమప్పుడు బైరవకుంట గ్రామానికి చెందిన ఈడిగ రామదాస్ గౌడ్ బాడుగకు ఉంటున్న 2/77 /1 నెంబర్ గల ఇంటిలో అందర్ %--% బహార్ అను పేకాట జూదము ఆడుచుండగా దేవనకొండ పోలిసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కే .శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది 1.ఈడిగ రామదాసు గౌడ్, వయస్సు 35 సం రాలు, తండ్రి: ఈడిగ కృష్ణుడు, బైరవకుంట గ్రామం, దేవనకొండ మండలం, 2.బోయ కౌలుట్ల, వయస్సు 45సం రాలు, తండ్రి: చిన్న అంజినేయ్య, గద్దేరాళ్ళ గ్రామం, దేవనకొండ మండలం 3.బోయ కనికిటి వెంకటేష్, వయస్సు 50 సం రాలు, తండ్రి: గోవిందు, కప్పట్రాల్ల గ్రామం, దేవనకొండ మండలం 4.బోయ తలారి రంగస్వామి, వయస్సు 35 సం రాలు, తండ్రి: నేట్టేకల్లు, పల్లెదొడ్డి గ్రామం, దేవనకొండ మండలం 5.బోయ బసవరాజు, వయస్సు 33 సం రాలు, తండ్రి: హనుమన్న, పల్లెదొడ్డి గ్రామం, దేవనకొండ మండలం 6. గొల్ల తిరుపతయ్య, వయస్సు 35 సం రాలు, తండ్రి: నల్లారెడ్డి, పల్లెదొడ్డి గ్రామం, దేవనకొండ మండలం 7.బోయ పెద్దయ్య, వయస్సు 33 సం రాలు, తండ్రి: లింగన్న, కుంకనూరు గ్రామం, దేవనకొండ మండలం 8 బోయ వీరేంద్ర, వయస్సు 22 సం రాలు, తండ్రి: ధర్మాన్న, కుంకనూరు గ్రామం, దేవనకొండ మండలం అను వారిని కనిపెట్టి, వారిని అదుపు లోనికి తీసుకోని వారి వద్ద ఉన్న బెట్టింగ్ నగదు %=౦% 14,150/-,ఐదు మొబైల్ ఫోన్స్, మరియు 52 పెకముక్కలను పంచాయతి దారుల సమక్షము లో స్వాదినము లోనికి తీసుకోని, దేవనకొండ పోలిసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కే .శ్రీనివాసులు వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైంది. దేవనకొండ మండల ప్రజలకు తెలియజేయడం ఏమనగా ఎవరైనా మట్కా, పేకాట మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట పరమైన కఠిన చర్య లు తీసుకుంటామని సిఐస్ శ్రీనివాసులు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజేపి నాయకులు



**నర్సంపేట, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

భారతీయ జనతా యువమోర్చా జిల్లా నాయకులు కరీంనగర్ విస్తారక్ ఊరుగొండ శివ వివాహ మహోత్సవానికి హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే కాన్టెస్టెడ్ అభ్యర్థి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ కంభంపాటి పుల్లారావు నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బీజేపీ సీనియర్ నాయకులు, పట్టణ మాజీ అధ్యక్షులు బాల్నే జగన్, యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,బీజేపీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, బిజెపి నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, యువ మోర్చా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల వంశీకృష్ణ, యువ మోర్చా రూరల్ మాజీ అధ్యక్షులు తనుగుల అంబేత్కర్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కూనమల్ల పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న కేసులను లోక్అదాలత్ లో పరిష్కరించుకోవాలి

- పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి దివ్య



**పత్తికొండ, ఏప్రిల్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

వివిధ కేసులకు సంబంధించి చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్న కేసులను జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించేందుకు న్యాయవాదులు కృషి చేయాలని పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వి.దివ్య తెలిపారు. పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు హాల్లో న్యాయవాదులతో జడ్జి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దివ్య మాట్లాడుతూ.. వివిధ కేసులలో పరిష్కరించేందుకు అవకాశం ఉన్న కేసులు కూడా పెండింగ్లో ఉన్నాయని అన్నారు. దీనివలన బాధితులకు న్యాయం జరగకపోగా, సమయం వృధా అవుతుందని తెలిపారు. పత్తికొండ కోర్టులో దాదాపు 3 వేలకు పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. అందువలన మే 11వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆస్తి తగాదాలు, ప్రో నోట్, చెక్ బౌన్స్ మరియు పెండింగ్లో ఉన్న సివిల్ కేసులకు సంబంధించినవి బాధితులతో మాట్లాడి రాజీ అయ్యేవిధంగా కేసులను పరిష్కరించేలా చూడాలని తెలియజేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మహేష్, ట్రెజరర్ రాజశేఖర్ నాయుడు, జాయింట్ సెక్రెటరీ వాసుదేవా నాయుడు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు గోపాల్ రెడ్డి, ఈరన్న, ఎల్లారెడ్డి, సత్యనారాయణ, కృష్ణ, రమేష్ బాబు, నరసింహ చారి, నారాయణస్వామి, దామోదరాచారి, బాల బాషా, ప్రసాద్ బాబు, జటంగి రాజు, వెంకటేశ్వర్లు, సుధాకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, నాగరాజు, హరికృష్ణ, పవన్, లోక్ అదాలత్ క్లర్క్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కార్యకర్తలను కలుసుకోరు

**ముద్రగడ పద్మానాభం ఆరోపణలు**

**కాకినాడ, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్పై వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం మండిపడ్డారు. కార్యకర్తలను ఆయన దగ్గరకు కూడా రానివ్వడని చెప్పారు. పవన్కు కార్యకర్తలు వచ్చి షేక్హ్యాండ్ ఇవ్వకూడదని.. వారిని అడ్డుకునేందుకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున జీతాలిచ్చి బౌన్సర్లను పెట్టుకున్నారని తెలిపారు. రోజుకు మూడు షిఫ్టుల్లో ఆ బౌన్సర్లు పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ముట్టుకోకూడదని.. షేక్హ్యాండ్ ఇవ్వకూడదనే పవన్ కల్యాణ్.. బ్లేడ్బ్యాచ్ వచ్చేస్తోందంటూ పవన్ నెపం వేయడం హాస్యాస్పదంగా ఉందని ఆరోపించారు. ప్రజల దగ్గరకు రాలేనప్పుడు పవన్ కళ్యాణ్కు రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. తామంతా ప్రజల్లోనే తిరుగుతున్నాం కాదా.. తమపై బ్లేడ్ బ్యాచ్ దాడులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పిరికితనం, చేతకానితనంతోనే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. కార్యకర్తలను దగ్గరకు కూడా రానివ్వడని చెప్పారు. పవన్ చుట్టూ రోజుకు మూడు షిఫ్టుల్లో బౌన్సర్లు పనిచేస్తున్నారని తెలిపారు. చుట్టూ బౌన్సర్లను పెట్టుకున్న పవన్ కళ్యాణ్.. బ్లేడ్ బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. పిరికితనం, చేతకానితనంతోనే పవన్ వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్నిఘనంగా నిర్వహించారు. ఈనెల 9న ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించే ఆస్థానానికి ముందు వచ్చే ఆరో రోజు గురువారం తిరుమంజనాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహించారు. అనంతరం ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుంచి దర్శనానికి అనుమతించారు.

## పెన్షన్లు ఆపించిన ఘనుడు బాబు

**ఆయన మొసలి కన్నీరును ప్రజలు నమ్మరు: సజ్జల**

**అమరావతి, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

చంద్రబాబు స్వార్ధంతో ఏం చేస్తున్నారో అర్థం కావడంలేదని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆ స్వార్ధంతోనే వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కుట్రలు చేశారని మండిపడ్డారు. వాలంటీర్లపై నిమ్మగడ్డ రమేశ్తో ఫిర్యాదు చేయించారని పేర్కొన్నారు. వాలంటీర్లను తప్పించాలని లేఖ ఇప్పించింది ఆయనే అని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ.. వాలంటీర్ల వ్యవస్థపై కుట్రతో చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత ఇంకా పెరిగిపోయిందని విమర్శించారు. పెన్షన్ల విషయంలో తమపై ప్రజాగ్రహం వస్తుందని టీడీపీ గుర్తించిందని.. కానీ చంద్రబాబు ఎంత సంజాయిషీ ఇచ్చినా జనం నమ్మరని సజ్జల విమర్శించారు. గతంలో ఒకటో తేదీన వాలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో 80 శాతం పెన్షన్ పంపిణీ పూర్తయ్యేదని.. కానీ ఇప్పటివరకు 60 శాతం పెన్షన్ల పంపిణీ మాత్రమే జరిగిందని చెప్పారు. పైగా స్వయంగా వెళ్లి తెచ్చుకోవాల్సి రావడంతో వృద్ధులు, దివ్యాంగులు కష్టపడుతున్నారని తెలిపారు. ఈ విషయంలో చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో వాలంటీర్లకు మద్దతుగా మాట్లాడుతున్నారని చెప్పారు. చంద్రబాబుకు సమాజంలో ఉండే అర్హత లేదని విమర్శించారు. ఈసీపై ఒత్తిడి తీసుకొచ్చి పెన్షన్లు అడ్డుకున్నారని తెలిపారు. ప్రధాని సభ వైఫల్యాన్ని చంద్రబాబు, దగ్గుబాటి పురంధేశ్వరి రాష్ట్ర పోలీసులపై రుద్దే ప్రయత్నం చేశారని సజ్జల అన్నారు. 20 మంది ఎస్పీలపై పురంధేశ్వరి ఫిర్యాదు చేయడం దారుణమని అన్నారు. పవన్ పార్టీ ఎందుకు పార్టీ పెట్టారో అర్థం కావడం లేదు.. ఎన్నికల ముందే కూటమి దివాలీ తీసిందని విమర్శించారు. షర్మిల తెలంగాణలో ఎందుకు పార్టీ పెట్టారో తెలియదు.. ఏపీకి వచ్చి ఎందుకు పోటీ చేస్తున్నారో తెలియదు.

## మిమ్స్లో సమ్మెకు సంపూర్ణ మద్దతు

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు**

**విజయవాడ, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం విజయవాడలో ప్రారంభమైంది. ఈ భేటీలో పోలిట్బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మిమ్స్ ఆంధ్రపేపర్ లిమిటెడ్ కార్మికుల నిరవధిక సమ్మెలకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పరిస్కరించాలని డిమాండ్ చేశారు. మిమ్స్లోనూ, ఆంధ్రపేపర్ లిమిటెడ్లోనూ యాజమాన్యాల మొండి వైఖరి వల్లే కార్మికుల నిరవధిక సమ్మెలు సాగుతున్నాయన్నారు. ఆంధ్రపేపర్ లిమిటెడ్లో గత 4 సంవత్సరాల నుంచి వేతన ఒప్పందాలు చేయకుండా యాజమాన్యం కాలయాపన చేసిందని శ్రీనివాసరావు ఆరోపించారు. గత 6 ఏళ్ళ నుంచి ప్రతి సంవత్సరం సుమారు రూ. 200 కోట్ల నికర లాభాలు ఆర్జించిందన్నారు. గుర్తింపు యూనియన్ ఎన్నికలు జరగకుండా కోర్టులను అడ్డుపెట్టుకొని నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. సీనియర్ కార్మికులను తొలిగించి.. కొత్త కార్మికులను విధుల్లోకి తీసుకుని వారికి చట్టవిరుద్ధంగా తక్కువ జీతాలు చెల్లిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామని శ్రీనివాసరావు అన్నారు.

## కడప నంద్యాల జిల్లాల్లో నిజం గెలవాలి

**నారా భువనేశ్వరి పర్యటన**

**కడప, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి జిల్లా పర్యటన కొనసాగుతోంది. మండుటెండను కూడా లెక్క చేయకుండా భువనేశ్వరిని కలిసేందుకు భారీగా టీడీపీ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడ్డారన్నారు. వైసీపీ రాక్షసపాలనలో టీడీపీ కార్యకర్తలను చంపడం,

హింసించడం, ఇబ్బందులు పెట్టడం అలవాటుగా మారిందని విమర్శించారు. వైసీపీ చేసే ప్రతీ తప్పును చంద్రబాబుపై నెట్టేస్తున్నారని మండిపడ్డారు. గంజాయి, ఇసుక, భూకబ్జాలు, కల్తీ మద్యం మాఫియా ముఠాలలో ఏపీని వైసీపీ ముందు వరుసలో నిలబెట్టిందని భువనేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. నిజం గెలవాలి యాత్రలో భాగంగా ఈరోజు ఉదయం జిల్లాలకు చేరుకున్న భువనేశ్వరి ముందుగా నగరంలోని 44 డివిజన్ చమ్మమియాపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చెంద్రాయుడు అనే భాదితుడి కుటుంబాన్ని పరామర్శించారు. చెంద్రాయుడు చిత్రపటానికి పూలమాలవేసి భువనేశ్వరి పరామర్శించారు. కడప, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గాల్లో భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన సాగనుంది. కడప, ప్రొద్దుటూరు, డోన్, నంద్యాల, శ్రీశైలం, పాణ్యం, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భువనమ్మ పర్యటించనున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించనున్నారు. ఈరోజు నుంచి మొదలయ్యే టూర్లో 12 మంది కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించనున్నారు. నందికొట్కూరులో 1, పాణ్యంలో 2, శ్రీశైలంలో 3, నంద్యాలలో 2, డోన్లో 2, ప్రొద్దుటూరులో 1, కడపలో 1 కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । ఏప్రిల్ । 5 । 2024



# మంచిచేసే మనకు... మోసం చేసే బాబుకు మధ్య యుద్ధం





- మన భవిష్యత్ నిర్ణయించే ఎన్నికలు
- కేవలం ఎమ్మెల్యేలు, ఎంపిలను ఎన్నుకోవడం కాదు
- మనలను మనం గెలపించుకునేందుకు సిద్ధం కావాలి
- చారిత్రక విజయానికి సిద్ధం కండి
- నాయుడుపేట మేమంతా సిద్ధం సభలో జగన్ పిలుపు

**తిరుపతి, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

మరో ఐదు వారాల్లో ఎన్నికలనే కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుందని, మేము చేస్తున్న మంచిని చూసి ఆదరించాలని సిఎం జగన్ పిలుపునిచ్చారు. ప్రతీవర్గం మంచి చేసే మనం.. మోసం చేసే చంద్రబాబు కూటమి తలపడతున్నాం. జగన్‌ను ఓడించాలని వాళ్లు.. పేదలను గెలిపించాలని మనం. మరో చారిత్రక విజయం దక్కించుకోవడం కోసం సిద్ధమా? అని నాయుడుపేట ప్రజా ప్రభంజనంను ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగించారు. తిరుపతి జిల్లా పరిధిలో గురువారం మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగింది. సాయంత్రం నాయుడుపేటలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. 'ఇవి కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేందుకు జరుగుతున్నవి కావు. పేద సామాజిక వర్గ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. ఈ ఓటు కేవలం ప్రజా ప్రతినిధుల్ని ఎన్నుకునేందుకు కాదు.. మన తలరాతను, మన భవిష్యత్తులను మనంతట మనమే రాసుకునేందుకని గుర్తు ఉంచుకోండని సీఎం జగన్ గుర్తు చేశారు. ఎన్నికలు రెండు భావజాలాలు.. పేదల అనుకూల భావజాలం, పెత్తందారుల అనుకూల భావజాలం మధ్య జరుగుతున్న సంఘర్షణ. అన్ని వర్గాలకు మనం మంచి చేశాం. 75 శాతం నా అని పిలుచుకునే సామాజిక వర్గాలకు డీబీటీ ద్వారా నేరుగా అకౌంట్లలో నగదు జమ చేసి లబ్ధి అందించాం. పెన్షన్లను మూడు వేల రూపాయాలకు పెంచుకుంటూ వచ్చాం. ఒకటో తేదీన వలంటీర్ల రూపంలో పెన్షన్లు ఇంటి వద్దకే అందించాం. అలాంటిది.. తన మనిషితో ఫిర్యాదు చేయించి పెన్షన్ల పంపిణీన్ని అడ్డుకున్నది చంద్రబాబు. పేదలకు ఇళ్ల పట్టాలు అందవద్దని కోర్టులకు వెళ్లారు. పేదల భవిష్యత్తు కొరకు.. అండగా తోడుగా నిలబడేందుకు మీరంతా కూడా సిద్ధమా? అని అడుగుతున్నా అని సీఎం జగన్ మరోసారి ప్రశ్నించారు. రాజకీయాలు నిజంగా దిగజారిపోయాయి. చెడిపోయాయి. ఏ స్థాయికి అంటే.. అవ్వాతాతలకు ఇంటి వద్ద ఇచ్చే పెన్షన్లను.. తాము చెబితేనే చంద్రబాబునాయుడు ఆపించారని అహంకార ధోరణితో వాళ్ల పార్టీ ఎమ్మెల్యేల అభ్యర్థులు(రాజమండ్రి టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు పేరు ప్రస్తావన) చెప్పారు. సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారో చూస్తున్నాం. చంద్రబాబు దుర్మార్గం వల్లే 31 మంది అవ్వా, తాతలు ప్రాణాలు కోల్పోయారు. చంద్రబాబును హంతకుడు అందాం.. అంతకంటే దారుణంగా చెబుదామా?.వలంటీర్ వ్యవస్థతో చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రాష్ట్రంలో 66 లక్షల మంది పెన్షన్లు అందుకుంటున్నారు. జూన్ 4వరకు ఓపిక పట్టండి. మళ్లీ మన ప్రభుత్వమే రాబోతోంది. తొలి సంతకం వలంటీర్ వ్యవస్థపైనే చేసి.. పెన్షన్ల పంపిణీ కొనసాగిస్తాం అని సీఎం జగన్ ప్రకటించారు. తెలుసా చంద్రబాబు.. తెలుసా యెల్లో ముఠా.. మీ జగన్ ఏం చెబుతాడో తెలుసా?. జగన్‌కు నా తోబుట్టువులుగా భావించే అక్కచెల్లెమ్మలు ఉన్నారు. నన్ను మనసారా ఆశీర్వదించే పేద అవ్వాతాతలు ఉన్నారు. నన్ను జగన్ మామా అని ప్రేమగా పిలిచే నా చిన్నారులు ఉన్నారని గర్వంగా చెబుతాడు ఈ జగన్. వీళ్లంతా నా వాళు .. వీళ్ల భవిష్యత్తు మార్చడం కోసం 58 నెలలుగా అడుగులు పడ్డాయి. గర్వంగా ఈ విషయం చెబుతున్నాని అన్నారు. అయ్యా చంద్రబాబు.. నువ్వు 14 ఏళ్లు, మూడుసార్లు సీఎం అని చెబుతావ్ కదా. మరి అన్నేళ్లు చేశానని చెప్పుకుంటూ.. నీ పేరు చెబితే ఒక్కటంటే ఒక్క మంచిగానీ, సంక్షేమ పథకం ఎవరికైనా గుర్తొస్తుందా?.. పైగా చంద్రబాబుకి గుర్తొచ్చేది.. వెన్నుపోటు అని సింబాలిక్‌గా సైగతో చూపించారు సీఎం జగన్. మనకు కోట్ల మంది అభిమానులు ఉంటే.. ఆ యెల్లో ముఠాకు పొరుగు రాష్ట్రం నుంచి అభిమానులు ఉన్నారు. ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5, ఓ దత్తపుత్రుడు. అంతా పొరుగు రాష్ట్రం నుంచే ఉన్నారు. వీళ్ల రాజకీయం దోచుకోవడం.. దాచుకోవడం.

గత 58 నెలల్లో మీ బిడ్డ వేసిన అభివృద్ధి, సంక్షేమ విత్తనాలు రాబోయే రోజుల్లో చూస్తారు. ఇంటింటికి మంచి చేయగలిగాం కాబట్టే.. వాళ్ల(చంద్రబాబు అండ్ కో) మాదిరి పొత్తులు, కుట్రలు, ఎత్తులు, జిత్తులతో పని లేదు. మోసం చేయలేదు. మంచి చేశాను కాబట్టే మళ్లీ ఓటేయమని అడిగేందుకు మీ ముందుకు రాగలిగాను. కాబట్టే.. మీ జగన్ ఇలా ఈరోజున స్వచ్ఛమైన మనషుతో, మంచి చేశాననే ఆత్మవిశ్వాసంతో ఆశీస్సులు కోరుతున్నాడు. రాబోయే ఎన్నికల కోసం కూడా అబద్దాలు చెప్పడు. సాధ్యం కాని వాగ్దానాలను మేనిఫెస్టోలో పెట్టడు. చంద్రబాబులా కిచిడీ మేనిఫెస్టోతో పోటీ పడాలనుకోవడం లేదు. పేదలపై ఈ జగన్‌కు ఉన్న ప్రేమ.. ఈ దేశ రాజకీయ చరిత్రలో మరే నాయకుడికి లేదు.. ఉండదు. మీ బిడ్డ మాట ఇస్తే తప్పేదే లేదు.. గుర్తు పెట్టుకోండి అని సీఎం జగన్ చెప్పారు. ఇప్పటికే కొనసాగిస్తున్న పథకాలు కొనసాగిస్తాం. మరిన్ని అడుగులు వేయగలిగే అవకాశం ఉంటే తప్పక చేస్తాం. ఈ 58 నెలల పాలనలో చెప్పనివి కూడా చాలా చేశాం. భవిష్యత్తులో మేనిఫెస్టోలో చేయగలిగిన మంచి అంతా చేస్తాను అని మీకు తెలియజేస్తున్నా. మరి.. మరోసారి బాబును నమ్మొచ్చా? అని ఆలోచించండి. 2014లో ఇదే చంద్రబాబు కూటమిగా ఏర్పడ్డాడు. ముగ్గురిని తెచ్చుకున్నాడు. స్వయంగా మేనిఫెస్టో కూడా ముఖ్యమైన హామీలు అంటూ ఇంటింటికి పంచాడు. ఈ ముఖ్యమైన హామీలను ఇదే చంద్రబాబు టీవీల్లో ప్రకటనలు ఇచ్చాడు... ప్రధాన హామీలంటూ స్వయంగా సంతకాలు చేశాడు.. మూడు సెంట్ల స్థలం ఇస్తా అన్నాడు.. కనీసం సెంటు స్థలం అయినా ఇచ్చాడా? ఇలా.. ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చాడా?. పోనీ ప్రత్యేక హోదా అయినా తెచ్చాడా?.. నేను అడిగేది ఒక్కటే. 2014లో ఇదే పెద్ద మనిషి ముఖ్యమైన హామీలంటూ పంపిన ఈ మేనిఫెస్టోలో ఏ ఒక్కటి కూడా చేయని పెద్దమనుషులు మళ్లీ కూటమిగా ఏర్పడి ఇదే ముగ్గురు రంగు రంగుల మేనిఫెస్టోతో కేజీ బంగారం, బెంజ్ కారు, సూపర్ సిక్స్ అంటూ మోసానికి దిగుతున్నారు. ఇలాంటి రాజకీయాలు చేసేవాళ్లు మనకు అవసరమా?.. అని ప్రశ్నించారు. వీళ్ల మోసాల నుంచి పేదల భవిష్యత్తును కాపాడుకోవడంలో స్టార్ క్యాంపెయినర్లుగా మారి.. ప్రతీ ఇంట్లో నుంచి ఆ స్టార్‌క్యాంపెయినర్లు వందల మందికి విషయాలు చెప్పాలి. అలా చెప్పించడానికి మీరంతా సిద్ధమా?.. సిద్ధమే అయితే.. జేబుల్లోంచి సెల్‌ఫోన్లు బయటకు తీసి టార్చ్ లైట్ వెలిగించి గట్టిగా చెప్పండి.. పేదవాడి భవిష్యత్తు కోసం.. వారి అబద్దాలు, మోసాలు, చీకటి రాతల మీద యుద్దానికి మేమంతా సిద్ధం అని చెప్పండి. విశ్వసనీయతకు, విలువలకు ప్రతీకగా మనం.. మోసాలు, కుట్రలు మరో వైపు యుద్ధం జరుగుతోంది. ఈ ఎన్నికలు.. మన ఓటుతో రాబోయే ఐదేళ్లు అధికారం ఇస్తారు. ఈ అధికారంతో మన తలరాతలు మారుతాయి. అందుకే 175కి 175 ఎమ్మెల్యేలు.. 25 పార్లమెంట్ సీట్లతో.. డబుల్ సెంచరీ కొట్టడానికి సిద్ధమా?. మరో రెండు నెలల్లో మళ్లీ మీ బిడ్డ? అధికారం చేపట్టేందుకు మీ దీవెనలు, ఆశీస్సులు కావాలని అన్నారు. తిరుపతి ఎంపీ అభ్యర్థిగా గురుమూర్తి.. నాకు తమ్ముడిలాంటివాడు. మంచివాడు.. సౌమ్యుడు. సూళురుపేట నుంచి సంజీవయ్యన్న.. నాకు అన్నలాంటివాడు. మంచివాడు..సౌమ్యుడు. తిరుపతి నుంచి అభినయ్.. యువకుడు, ఉత్సాహ వంతుడు.. మంచి చేయడానికి అడుగులు వేసేందుకు తాను సిద్ధం అని ముందుకు వచ్చాడు. గూడురు నుంచి మురళన్న.. మీ అందరికి ఇది వరకే పరిచయం ఉన్న వ్యక్తి. సౌమ్యుడు. సత్యవేడు నుంచి రాజేష్.. నాకు తమ్ముడిలాంటి వాడు. మంచివాడు. సౌమ్యుడు. కాళహస్తి నుంచి మధును . చూడడానికి మొరటు.. కానీ, మనిషి మంచోడు. మనసు వెన్న. వెంకటగిరి నుంచి రాము.. నాకు స్నేహితుడు కూడా. మంచివాడు.. సౌమ్యుడు.. సర్వేపల్లి శాసనసభ్యుడు, మంత్రి నా సహచరుడు.. అన్ని రకాలుగా దగ్గరివాడు.. అంతకంటే ఎక్కువ. కష్టకాలంలో పార్టీ బాధ్యతలు తాను భుజాన వేసుకుని నిలబడ్డాడు గోవర్ధనన్న.. మీ అందరి ఆశీస్సులు, చల్లని దీవెనలు ఈ అభ్యర్థులపై ఉంచాలని ప్రార్థిస్తున్నా అని సీఎం జగన్ కోరారు. మన గుర్తు తెలియనివాళ్లు.. ఎవరైనా మిగిలి ఉంటే.. గుర్తు ఫ్యాన్. ప్రతీ ఒక్కరికీ చెబుతున్నా.. ఫ్యాన్ మీద వేసే రెండు ఓట్లు రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇవాల్టి మీ బతుకులంటే ఇంకా మంచిగా చేస్తాను అని మాటిస్తున్నా. మీ బిడ్డకు తోడుగా ఉండడండి అని కోరుతూ సెలవు తీసుకుంటున్నా.. అని నాయుడుపేట మేమంతా సిద్ధం బహిరంగ సభ ద్వారా సీఎం జగన్ పిలుపునిచ్చారు.

## ప్రజావేదిక ధ్వంసం నుంచి విధ్వంస పాలన

**175 సీట్లు ఇస్తే అడ్డూ అదుపు ఉంటుందా**

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సూటి ప్రశ్న**

**విజయవాడ, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

ప్రజావేదిక ధ్వంసం నుంచి జగన్ విధ్వంస పాలన మొదలైందని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ ఐదేళ్లపాటు అదే కొనసాగిందన్నారు. గురువారం నాడు గొల్లపూడిలో టీఎన్ఎస్ఎఫ్ నేతలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో తెలుగు నాడు విద్యార్థి సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... గత ఎన్నికల్లో 151 అసెంబ్లీ సీట్లు ఇస్తేనే ఇంత దుర్మార్గంగా పరిపాలించారని.. ఇప్పుడు ఇంకా వై నాట్ 175 అసెంబ్లీ సీట్లు అంటూ అన్నింటిని గెలిస్తే ఇంకా ఈ రాష్ట్రంలో ప్రజలు, సామాన్యులు బతికే పరిస్థితి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పేదలు ఎవరో..? పెత్తందారులు ఎవరో..? ప్రజలే తేల్చుకుంటారని చెప్పారు. సామాన్యుడి నెత్తిన పెత్తందారులను పెట్టింది ఎవరని ప్రశ్నించారు. తాను వైసీపీ టికెట్ ఇచ్చినా పోటీ చేయనని తేల్చిచెప్పానని కాబట్టే ఇది జగన్మోహన్ రెడ్డికి, కేపీకి మధ్య జరుగుతున్న పోటీ అంటున్నారని చెప్పారు. ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత యువకులదేనని అన్నారు. ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి మహాకూటమిని గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యువత భవిష్యత్తును పణంగా పెట్టారని మండిపడ్డారు. అమరావతి రాజధాని నాశనం చేసి, పరిశ్రమలు రాకుండా అడ్డుకొని కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టారని ధ్వజమెత్తారు. మూడు రాజధానుల పేరిట ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి అధికారం కోసం వైసీపీ ప్రభుత్వం ఎన్నో అరాచకాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. పీలో పరిశ్రమలు పెట్టాలంటేనే పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులాల వారీగా నాయకులను విడగొట్టి, ఏ కులం వారిని, ఆ కులం వారితోనే తిట్టించడం జగన్‌రెడ్డికి ఎంతవరకు సబబని నిలదీశారు. ఈ ముఖ్యమంత్రి ప్రజానాయకుడా? ముఠా నాయకుడా? అని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఎద్దేవా చేశారు.

## వైసిపికి ఆమంచి రాజీనామా

- కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయం

**చీరాల, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది.. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరింత రక్తికట్టిస్తున్నాయి. ముఖ్యంగా నేతల కప్పదాట్లు ఊపందుకున్నాయి. ఇప్పటికే అధికార పార్టీకి చెందిన కీలక నేతలు ఆ పార్టీని వీడగా.. మరికొందరు ఆ బాటలో నడుస్తున్నారు. తాజాగా వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్. వైసీపీకి రాజీనామా చేశారు. చీరాల వైసీపీ టిక్కెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆమంచి, అప్పటి నుంచి ఆయన పార్టీ మారాలని యోచిస్తున్నారు. తాజాగా తన నిర్ణయాన్ని ఖరారు చేసుకున్నారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు.. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆమంచి కృష్ణ మోహన్ తెలిపారు.

## అమేథీలో స్మృతిపై పోటీకి వాద్రా

**రంగంలోకి దింపాలని కాంగ్రెస్ యోచన**

**రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రియాంక భర్త వెల్లడి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

యూపిలోని అమేథీ నుంచి కేంద్రమంత్రి స్మృతి ఇరానీని ఢీకొనేందుకు కాంగ్రెస్ రంగం సిద్ధం చేసింది. ప్రియాంక భర్త వాద్రాను రంగంలోకి దింపాలని యోచిస్తోంది. కాంగ్రెస్ వారసత్వంలో ఇప్పుడు అల్లుడు కూడా దిగబోతున్నాడు. ఈ క్రమంలో రాజకీయాల్లోకి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా వెల్లడించారు. తాను రాజకీయాల్లోకి రావాలని అమేథి నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. అమేథి ప్రస్తుత ఎంపీ స్మృతీ ఇరానీ వల్ల నియోజకవర్గ ప్రజలు బాగా నిరాశకు గురయ్యారని చెప్పారు. అందుకే గాంధీ కుటుంబ సభ్యుడిని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్మృతీ ఇరానీని ఎంపీగా గెలిపించి తప్పు చేశామనే భావన ఇప్పటికే ఈ నియోజకవర్గంలో ఉందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అమేథి నియోజకవర్గ ఎంపీగా స్మృతీ ఇరానీ.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటు పడలేదని.. కేవలం గాంధీ కుటుంబంపై ఆరోపణలు చేయడానికి, వారిని కించ పరచడం కోసమే ఆమె పని చేశారని రాబర్ట్ వాద్రా వివరించారు.అలాగే స్మృతీ ఇరానీని గెలిపించి తప్పు చేశామని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారని.. అందుకే గాంధీ కుటుంబ సభ్యుడు రావాలని వారు ఆకాంక్షిస్తున్నారన్నారు. రాయబరేలి లేదా అమేథి నుంచి ఎన్నికల బరిలో దిగి.. ఆయా నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అలాగే వారి భద్రత కోసం పాటు పడతానని చెప్పారు. ఇప్పటికే అమేథి, రాయబరేలి, సుల్తాన్‌పూర్, జగదీష్‌పూర్ ప్రజల కోసం గాంధీ కుటుంబం చాలా పాటుపడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.మరోవైపు రాయబరేలి లేదా అమేథి నుంచి ప్రియాంకా గాంధీ బరిలో దిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకోసం ఆమె అభ్యర్థిత్వంపై పరిశీలన జరుగుతోన్నట్లు సమాచారం. ఇక అమేథి నుంచి మళ్లీ రాహుల్ గాంధీ పోటీ చేయాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులు చాలా బలంగా కోరుకుంటున్నారు. అయితే గత ఎన్నికల్లో అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో దిగారు. ఆమె చేతిలో రాహుల్ గాంధీ ఓటమి పాలయ్యారు. మరోవైపు కేరళలోని వాయునాడు నుంచి కూడా రాహుల్ గాంధీ బరిలో దిగారు. దీంతో ఆయన వాయునాడు ఎంపీగా కొనసాగారు. ఇక ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్ర రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించడం ఇదే తొలిసారి కాదు. గతంలో అంటే 2022, జులైలో నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, అత్త సోనియా గాంధీని నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీ ల్యాండరింగ్ కేసులో ఈడీ ప్రశ్నించింది. ఆ సమయంలో సైతం తాను రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తానని రాబర్ట్ వాద్రా ప్రకటించిన సంగతి తెలిసిందే.

## జగన్‌కు మరోఛాన్స్ లేదు

**ఇక నో చాన్స్ అంటూ ప్రచారం**

**పాలకొల్లులో నేటి చంద్రబాబు రోడ్‌షోకు ఏర్పాట్లు**

**భీమవరం, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

జగన్ విముక్త ఆంధ్రప్రదేశే తమ కూటమి లక్ష్యం అని పాలకొల్లు విపక్ష నేతలు స్పష్టం చేశారు. ఒక్క ఛాన్స్.. ఒక్క ఛాన్స్ అన్న వైసీపీకి ఇంకా నో ఛాన్స్.. అని తేల్చి చెప్పారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. రూ. 12 లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. జగన్ విముక్త ఆంధ్రప్రదేశే తమ కూటమి లక్ష్యంగా చెప్పారు నేతలు. ఒక్క ఛాన్స్.. ఒక్క ఛాన్స్ అన్న వైసీపీకి ఇంకా నో ఛాన్స్.. అని, ఈ ఎన్నికల్లో జగన్ తట్టాబుట్టా సర్దుకోవాల్సిందేనని చెప్పారు. జనాల చేతిలో వైసీపీ చావుదెబ్బ తినడం ఖాయం అన్నారు. పాలకొల్లులో శుక్రవారం సాయంత్రం జరగబోయే చంద్రబాబు నాయుడు రోడ్ షో కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు విపక్ష కూటమి నేతలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బోణం చినబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక వివరాలు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు చంద్రబాబు నాయుడు రోడ్ షో, భారీ బహిరంగ సభ ఉంటుందని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు కూటమి నేతలు. పాలకొల్లు ÷ర్ స్టేషన్ సెంటర్ నుంచి గాంధీబొమ్మల సెంటర్ వరకు చంద్రబాబు రోడ్ షో ఉంటుందన్నారు. ప్రజాగళం సభను విజయవంతం చేయడానికి రైతులు, యువకులు, నిరుద్యోగులు కదిలి వస్తారని చెప్పారు. మహిళలు స్వచ్ఛందంగా గడపగడప నుంచి బయటకు వచ్చి కదం తొక్కుతారన్నారు. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం పాలనా విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు విపక్ష నేతలు. బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్‌లో 10 శాతం తగ్గించి 26 వేల రాజకీయ పోస్టులు పోగొట్టారని ఆరోపించారు. తెలుగుదేశానికి పాలకొల్లు నియోజకవర్గం కంచుకోట అని.. ఇప్పుడు జనసేన, బీజేపీ తోడు కావడంతో మరింత బలపడిందన్నారు. శుక్రవారం పాలకొల్లులో చంద్రబాబుకు ఘన స్వాగతం పలుకుతామని చెప్పారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**విశాఖపట్టణం, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం అక్కిరెడ్డిపాలెంలో గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యాన్‌ను లారీ ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందగా మరో పది మంది తీవ్రంగా గాయపడడంతో కెజిహెచ్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా క్రేన్ సహాయంతో పక్కకు తొలగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీసులు విస్తృత తనిఖీలు

- **25 లక్షల నకిలీ నోట్లు పట్టివేత**

**హైదరాబాద్, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 25 లక్షల నకిలీ నోట్లను మహేశ్వరం ఎస్‌ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల తరుణంలో ఇలా నకిలీ నోట్లు పట్టుబడడం కలకలం సృష్టించుతోంది. వాహనాలు తనిఖీ చేస్తుండగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రూ. 25 లక్షల నకిలీనోట్లు దొరికాయి. వాటిని మహారాష్ట్ర నుంచి తీసుకొస్తున్నట్లు, నలుగురు నిందితులను అరెస్టు చేశారు.

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట

- **సిఎం పదవి తొలగించాలన్న పిటిషన్ తిరస్కరణ**

**న్యూఢిల్లీ, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ తిహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో ఊరట లభించింది. జైలులో ఉన్న ఆయనను సీఎం పదవి నుంచి తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం రోజున తిరస్కరించింది. సీఎం పదవిలో కొనసాగాలా వద్ద అనే అంశం కేజ్రీవాల్ వ్యక్తిగతంగా నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది కోర్టు తెలిపింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ కస్టడీలో ఉన్నందున కేజ్రీవాల్‌ను సీఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ వారం రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది.హిందూ సేన జాతీయ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త విష్ణు గుప్తా ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ అంశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. దీనిపై దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ లేదా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోడాతో కూడిన బెంచ్ తెలిపింది. దీంతో జైలు నుంచే బాధ్యతలు నిర్వర్తించే అవకాశం కేజ్రీవాల్‌కు కలిగింది. కాగా ఢిల్లీ సీఎంగా కేజ్రీవాల్‌ను తొలగించాలంటూ పిల్ దాఖలు కావడం ఇది రెండోసారి కావడం గమనార్హం. . సూరజ్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి మార్చి28న పిటిషన్ దాఖలు చేయగా దానిని న్యాయస్థానం కొట్టివేసింది.

# వర్షపాతం కారణంగా అడుగంటిన జలాలు

- **పొదుపుగా వాడుకుంటేనే మనుగడ: వివేక్**

**పెద్దపల్లి, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో తక్కువ వర్షపాతం కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని.. అందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ సంవత్సరం 60శాతం వర్షాలు తక్కువ పడ్డాయని...అందుకే భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని చెప్పారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలి.. ముంబై లాంటి నగరాల్లో కూడా నీటి కష్టాలు తప్పడం లేదని ఆయన చెప్పారు. గురువారం జిల్లాలోని ధర్మారం మండలం కమ్మరిఖాన్ పెట్ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసికట్టుగా పని చేస్తామని చెప్పారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ బాగుండాలన్నారు. సంవత్సరం క్రితం ఆలయ అభివృద్ధి కోసం గౌడ కులస్తులు తనతో చర్చించారని... వాళ్లు తనను ఎప్పుడు మర్చిపోలేదన్నారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారని.. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మనకు బాధలు వస్తే దేవుడిని మొక్కుతం, పూజలు చేస్తాం.. ఇలాంటి సాంస్కృతి ఏ దేశంలో లేదని అన్నారు. నాలుగేండ్లు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డితో కలిసి ప్రజల కోసం పనిచేశామన్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అభివృద్ధి చేస్తామని వంశీకృష్ణ అన్నారు.

# ఆర్గానిక్ ప్రమాద బాధితులకు హరీష్ పరామర్శ










- **మృతుల కుటుంబాలకు 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్**

**సంగారెడ్డి, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

ఆర్గానిక్ పరిశ్రమ పేలుడులో క్షతగాత్రులై ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి, మెదక్ భారాస అభ్యర్థి వెంకటరామరెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు, క్షతగాత్రులకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతి చెందినవారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంస్థ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. తక్షణమే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి క్షతగాత్రులు ఎక్కడెక్కడున్నారో లెక్కతేల్చాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మంత్రుల పరామర్శలు, కంటితుడుపు చర్యలు పనికిరావని చెప్పారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామ శివారులో ఎస్ బి ఆర్గానిక్ రసాయన పరిశ్రమలో బుధవారం బాయిలర్ ఆయిల్ రియాక్టర్ పేలి సంస్థ డైరెక్టర్‌తో సహా ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

## ప్రపంచ పటంలో నిలిచిన ఫణిగిరి

- **పురాతన నాణెలను పరిశీలించిన అధికారులు**

**సూర్యాపేట, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

ప్రపంచ పటంలో నిలిచిన ఫణిగిరి బౌద్ధ క్షేత్రం తెలంగాణకే తలమానిక మని రాష్ట్ర పురావస్తు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ అన్నారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో తవ్వకాల్లో ఇక్ష్వాకుల కాలంనాటి మట్టి పాత్రల్లో 3,730 సీసపు నాణెళిలు, రాతి పూసలు, సున్నపు రాతి విగ్రహాలు లభించాయి. ఈ సందర్భంగా వాటిని పురవాస్తు శాఖ డైరెక్టర్ భారతీ హోలికేరితో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఫణిగిరి బౌద్ధ క్షేత్రానికి తెలంగాణలో చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. భారతదేశంలో ఇంతవరకు ఎక్కడా దొరకని 3,730 నాణెళిలు లభించాయని తెలిపారు. ఈ నాణెళిలు ఒకవైపు ఏనుగు, మరోవైపు ఉజ్జయిని గుర్తులు కలిగి ఉన్నాయి. ఇక్ష్వాకుల కాలం నాటి నాణెములుగా క్రీ.శే 2-4 శతాబ్దంగా నిర్ధారించినట్లు చెప్పారు. వీటిని వెలికితీయడంలో ఆర్కియాలజీ సిబ్బంది శ్రమ వెలకట్టలేనిదని ప్రశంసించారు. మన చారిత్రక సంపదను న్యూయార్క్‌లో ప్రదర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది మన సంపద. దీనిని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ నేలలో ఉన్నటువంటి అమరావతి, నేలకొండపల్లి వంటి బౌద్ధ సంపద ఎక్కడ కూడా లేదన్నారు. చాడలో కూడా తవ్వకాలు ప్రారంభించామని పేర్కొన్నారు. ఫణిగిరి వైభవాన్ని చూసేందుకు విదేశీ పర్యాటకులు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు.

## కోతులు పడ్డ ట్యాంకుల పరిశీలన

- **ప్రజలకు వైద్య చికిత్స అందించాలన్న ఎమ్మెల్యే**

**నల్లగొండ, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

మున్సిపాలిటీ శాఖలో నిర్లక్ష్యం అలుముకుంది. ప్రజలకు తాగునీటినందించే వాటర్ ట్యాంకు లను నిత్యం తనిఖీ చేసే సమయం కూడా అధికారులకు లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిమండిపడ్డారు. సోమవారం నాగార్జునసాగర్‌లో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, నోముల భగత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాటర్ ట్యాంకులో పడి కోతులు చనిపోయిన నీళ్లు తాగి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే వారికి వైద్య పరీక్షలు చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు పాలన గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. తెలగాణలో దోచుకుని ఢిల్లీకి ముడుపులు పంపేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ బిజీగా ఉందని ఆరోపించారు. ఇప్పటికి గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. సాగునీటికి నీళ్లు అందించమంటే కూడా ప్రభుత్వానికి చేతకాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ బయటకి రాగానే ప్రాజెక్టుల నుంచి నీళ్లను వదిలారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో తాగు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మాదిగలకు సీట్ల కేటాయింపులో మొండిచేయి

**హైదరాబాద్, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాదిగ కులానికి చెందిన మేధావులు, విద్యార్థులు మండిపడుతున్నారు. అటు అసెంబ్లీ, ఇటు పార్లమెంట్ సీట్ల కేటాయింపులో మాదిగలను రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు. 75 శాతం జనాభా ఉన్న మాదిగలకు రేవంత్ మొండి చేయి చూపుతున్నారని, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్‌లో మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో అధిక శాతం ఉన్న మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించకపోవడంతో.. మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ మండిపడింది. కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా.. ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, మల్లికార్జున్ ఖర్గేకు వ్యతిరేకంగా విద్యార్థి నాయకులు నినాదాలు చేశారు.

## జులైలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సదస్సు

**హైదరాబాద్, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్‌పై విస్తృత పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం హైదరాబాద్‌లో టెక్‌హబ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జులైలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సదస్సు నిర్వహిస్తామన్నారు. ఏఐ సిటీకి 200 ఎకరాలు కేటాయించామన్నారు. అలాగే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేసి ఐటీ పరిశ్రమ అవసరాలు తీరుస్తామని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ పరిశ్రమను రాష్ట్రమంతా విస్తరించేలా చేయడమే తమ లక్ష్యం అన్నారు.

## 15వతేదీకి ఎస్ఏ-2 పరీక్షల వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు నిర్వహించే ఎస్ఏ-2 పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ పరీక్షలను ఏప్రిల్ 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. ఏప్రిల్ 15 నుంచి 22వ తేదీ వరకు ఎస్ఏ-2 పరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 23వ తేదీన ఫలితాలు ప్రకటించి, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం స్కూళ్లకు వేసవి సెలవులు ప్రకటించనున్నారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. 8వ తరగతికి ఉదయం 9 నుంచి 11:45 గంటల వరకు, 9వ తరగతికి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎస్ఏ-2 పరీక్షల వాయిదాను డీఈవోలు, స్కూళ్ల ప్రిన్సిపల్స్, విద్యార్థులు గమనించాలని అధికారులు సూచించారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శుక్రవారం । ఏప్రిల్ । 5 । 2024



# నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

- వారి ఉపాధిపై దెబ్బకొట్టిన సర్కార్
- కాంగ్రెస్ రాకతో చీకట్లు అలముకున్నాయి
- వెంటనే ఆదుకునే ఏర్పాట్లు చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తరువాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తెలంగాణలో ఏర్పడిందని అన్నారు. నేతన్నల బతుకులు ఆగం అయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని, నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్డర్లు అపేసిందని మండిపడ్డారు. గతంలో మాదిరిగా నేతన్నలకు చేతినిండా అర్డర్లు వేంటనే ఇవ్వాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని.. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అవసరం అయితే మరింత సాయం చేయాలని సూచించారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరమని, వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ సర్కార్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ అన్నారు. ఈ పదేండ్లలో నేతన్నలకు చేతి నిండా పని కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమైక్య రాష్ట్రంలో నాటి సంక్షోభం నెలకొందని ఆయన పేర్కొన్నారు. నేతన్నలకు ఆర్డర్లు ఆపడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాదిరే నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలి. అవసరమైతే మరింత సాయం చేసి ఆదుకోవాలన్నారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరం. వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు పండుగలా కళకళలాడిన చేనేతరంగం.. మీ కాంగ్రెస్ రాగానే మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో వస్త్ర పరిశ్రమ ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో మునిగిపోయిందో.. మళ్లీ కాంగ్రెస్ వచ్చి నాగులునెలలు గడవకముందే అదే విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటోంది. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరి




వల్ల గత నాలుగు నెలలుగా నేతన్నలు చేనేత పనులకు దూరం అవడంతోపాటు, పవర్ లూమ్స్ పూర్తిగా బంద్ అయ్యాయి. చేనేత కార్మికులు, పవర్ లూమ్ ఆసాములతోపాటు కార్మికులు రోడ్డున పడటంతో.. పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ముందు చూపు లేకపోవడం వల్ల వేలాది మంది నేతన్నలు, పవర్ లూమ్ కార్మికులు, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నా మీ ప్రభుత్వానికి కనీస కనికరం లేదు. తమకు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక లోకం.. ప్రతినిత్యం దీక్షలు, ధర్నాలు, నిరసనలతో.. ఏదో ఒక రూపంలో తమ ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ మీ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకపోవడం అత్యంత దారుణమైన విషయం. ఆదుకోవాల్సిన అధికార పార్టీ నేతలే కార్మికులను అవమానించేలా మాట్లాడటం.. వారి మనోస్థయిర్యాన్ని మరింత దెబ్బతీస్తోంది. ఇటీవల కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం ప్రతి కార్మికుని గుండెను గాయపరిచింది. ఈ క్రమంలోనే ఆర్థిక ఇబ్బందులతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తడుక శ్రీనివాస్ అనే నేత కార్మికుడు ఉరి వేసుకుని తనువు చాలించాడు. ఇది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యగానే నేతన్నలు భావిస్తున్నారు. నేతన్నలపైనా కాంగ్రెస్ కున్న చిన్న చూపు ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చిన మీకు ఒక్క సారి గతం గురించి వివరించే ప్రయత్నం చేస్తున్నాను. సరిగ్గా ఇవే పరిస్థితులు సమైక్యరాష్ట్రంలో నెలకొని ఉండేవి. తెలంగాణ సాధించాక పాలనా పగ్గాలు చేపట్టిన కేసిఆర్ గారు తెలంగాణలో నేతన్నలను, వస్త్ర పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, సంక్షోభం నుంచి గ్టటెక్కించడానికి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. చిక్కిశల్యమైన ఈ పరిశ్రమను ఆదుకోవడానికి స్వయంగా వస్త్ర పరిశ్రమ పెద్దలను పిలిపించి ఒక రోజంతా అధికారులతో కలిసి అప్పటి సీఎం కేసిఆర్ గారు సమీక్ష నిర్వహించారు. నేతన్నల వేతనాలను, కూలీలను రెట్టింపు అయ్యేలా, ప్రతి కార్మికుడు నెలకు 15 నుంచి 20 వేలు సంపాదించుకుని గౌరవప్రదంగా జీవించేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. అనేక వినూత్నమైన సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారు. చేనేత మిత్రా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలు ప్రారంభించాము. వీటి కోసం భారీ ఎత్తున గత 60 ఏండ్లలో ఎప్పుడు లేనంత బ్జడెట్ కేటాయించాము. గతంలో ఇతర రాష్ట్రాలనుంచి సరఫరా అయ్యే, రాజీవ్ విద్యా మిషన్, సర్వశిక్ష అభియాన్ కార్యక్రమాల ఆర్డర్లను రాష్ట్రంలోని నేతన్నలకు ఇచ్చి, చేతి నిండా పని కల్పించింది నాటి ప్రభుత్వం. దీంతో అప్పటిదాకా ఉపాధి లేక అల్లాడిన కార్మికులకు పని లభించింది. సంప్రదాయంగా వస్తున్న వృత్తిని కొనసాగిస్తూనే పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా వారిని తీర్చిదిద్దేందుకు కూడా ప్రభుత్వం తోడ్పాటునందించింది. మగ్గాల అధునీకీకరణ, రుణాల మాఫీ, మార్కెట్ తో అనుసంధానం వంటి అల్ రౌండ్ అప్రోచ్ తో ముందుకు సాగింది. వీటన్నింటి వలన కార్మికులకు ఉరట లభించడంతో, వీరికి మరింత పని కల్పించడంతోపాటు, కడుపునిండా అన్నం పెట్టేలా బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా అమలుచేసిన బతుకమ్మ చీరల పథకం ప్రారంభించింది. బతుకమ్మ చీరల ఆర్డర్లు కూడా అందించడంతో.. కార్మికులకు చేతి నిండా పని దొరికింది. దీంతోపాటు.. రంజాన్, క్రిస్మస్ కానుకల్లో ఇచ్చే వస్త్రాల ఆర్డర్లు కూడా వారికి ఇవ్వడంతో కార్మికులకు మరింత ఉపాధి పెరిగింది. ఇలా ఏడాదికి దాదాపు ఎనిమిది నెలల వరకూ వరుస ఆర్డర్లు అందడంతో.. సాంచాల పరిశ్రమలో సంతోషం వెల్లివిరిసింది. పవర్ లూమ్ లను ఆధునీకరించుకునేందుకు సబ్సిడీపై రుణాలు కూడా ఇవ్వడంతో వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన జీవితాల్లో కొత్త వెలుగులు నింపినట్టయింది. నేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ఆ మహాయజ్ఞం ఎన్నో గొప్ప ఫలితాలను ఇచ్చింది. తెలంగాణలో వస్త్రపరిశ్రమ విస్తరించి ఉన్న వివిధ ప్రాంతాలతోపాటు.. కాంగ్రెస్ తోపాటు గత ప్రభుత్వాల పాలనలో ఒకప్పుడు ఉరిశాలగా ఉన్న సిరిసిల్ల కొత్త కాంతులతో వెలుగులీనింది. వీటికి తోడు నేతన్నకుభీమా అమలుచేయడంతో కార్మికుల కుటుంబాలకు ధీమా లభించింది. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో కార్మికలోకంలో కొనుగోలు శక్తి కూడా పెరిగింది.. ఓవైపు కార్మికుల సంక్షేమం, మరోవైపు సమగ్ర అభివృద్ధితో వారి జీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. పవర్ లూమ్ కార్మికులు అధికంగా ఉండే? కరీంనగర్, సిరిసిల్లతోపాటు.. వరంగల్, ఇతర ప్రాంతాల్లోని కార్మికులకు కూడా బీఆర్ఎస్ హయాంలో కోట్ల విలువైన ఆర్డర్లు ఇవ్వడంతో.. వస్త్ర పరిశ్రమకున్న అన్ని సమస్యలు తొలగిపోయాయి. మళ్లీ కాంగ్రెస్ రాగానే చిమ్మ చీకట్లు అలుముకుంటున్నాయి.. పరిశ్రమను దెబ్బతీయడం తో పాటు.. కార్మికుల జీవితాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తున్న మీ కాంగ్రెస్ సర్కారు వెంటనే తన తీరు మార్చుకోవాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన కార్యక్రమాలను భేషజాలకు వెళ్లకుండా కొనసాగించాలి. మాప్రభుత్వం ఉన్నప్పుడు నెల నెలకు కార్మికుల ఖాతాల్లో నేరుగా సూమారు 3000 రూపాయాల వరకు పడేవి. ఈ ప్రభుత్వం వచ్చాకా చేనేత మిత్రా కార్యక్రమం అగిపోయింది. మూలన పడిన సాంచాలను తిరిగి తెరిపించడానికి.. పరిశ్రమకు రావాల్సిన రూ.270 కోట్లు బకాయిలను కూడా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. మరోవైపు సొంత రాష్ట్రంలోని కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ పెద్దలు కమిషన్లకు కక్కుర్తి పడి.. తమిళనాడుకు, సూరత్ కు ఆర్డర్లు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. రైతాంగ సంక్షోభాన్ని చూసినట్టు నేతన్నల సంక్షోభాన్ని కూడా రాజకీయ కోణంలో కాకుండా.. పేద బడుగు, బలహీన వర్గాలైన నేతన్నల కోణంలో ఆలోచించి వెంటనే పరిష్కరించాలని రాష్ట్రంలోని నేత కార్మికుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వెల్లడించారు.

# రాజకీయ నాయకులకు ముచ్చెమటలు

**హైదరాబాద్, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

ఎండలు దారెత్తిస్తున్నాయి. ఎన్నికల సమయం కావడంతో ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా భయపడుతున్నారు. ఈ ఎండాకాలం బయటపడేదెలా అని ఆలోచిస్తున్నారు. ప్రచారానికి వేకువ జామునే వెళుతున్నా మధ్యాహ్నం అయితే గానీ రరావడం కుదరడం లేదు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు మండు వేసవిని తలపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో పగటి ఉ ష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. వడగాడ్పుల తీవ్రత పెరిగింది. మరో నాలుగు రోజల పాటు ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతవారణ శాఖ అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 11 నుంచి సాయం త్రం 3గంటల వరకూ చిన్న పిల్లలు, వృద్దులు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచిస్తున్నారు. వ్యవసాయ రంగంలో ప్రత్యేకించి ఆరుబయట పంట పొలాల్లో పనిచేసే రైతులు, రైతు కూలీ లు తగిన జాగ్రత్తలు తీసుకోవలని హెచ్చరిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు వేడిగాలుల కారణంగా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉం దని, వ్యవసాయ పనులు ఉదయం 11లోపు ముగించాలని, అదేవిధంగా తిరిగి సాయంత్రం మూడుతర్వాత కొనసాగించుకోవచ్చని సూచిస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదయ్యాయి. నల్లగొండ జిల్లా నిడమనూర్‌లో అ త్యధికంగా 43.5డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైం ది. రాష్ట్రంలోని



మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన వాతవరణం నెలకొంది. టీక్యాతాండా, ధరూర్‌లో 43.4, పెబ్బేర్‌లో 43.3, నాంపల్లిలో 43.2, కొరటపల్లి, బుగ్గబావిగూడ, తిరుమలగిరి కేంద్రాల్లో 43.1,వడ్డేపల్లిలో 43,కోనైపల్లి ,ఇబ్రహింపట్నం, 42.9డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయిలో గాలులు దక్షిణ , ఆగ్నేయ దిశల నుంచి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల నాలుగు రో జుల్లో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2నుండి 3డిగ్రీల వరకూ పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రాగల 24గంటల్లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని ,ఉష్ణోగ్రతలు గరిష్టంగా 39డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.

# స్టీఫెన్ రవీంద్రపై డీఎస్పీ ఫిర్యాదు

**హైదరాబాద్, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

సైబరాబాద్ మాజీ సీపీ, ప్రస్తుత హోంగార్డ్స్ ఐజీ స్టీఫెన్ రవీంద్రపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కమాండ్ కంట్రోల్ డీఎస్పీ గంగాధర్ ఫిర్యాదు చేశారు. తాను నార్సింగి సీఐగా ఉన్నప్పుడు భూ వివాదంలో జోక్యం చేసుకున్నానని ఆరోపిస్తూ రవీంద్ర సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. భూ కబ్జాదారులతో చేయి కలిపి, ఎలాంటి విచారణ చేయకుండానే తనను సస్పెండ్ చేశారన్నారు. దీనివల్ల పదోన్నతి అవకాశం కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతి అవకాశం పరిశీలించాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ.. న్యాయస్థానం ఉత్తర్వులను స్టీఫెన్ రవీంద్ర లెక్క చేయలేదని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పలువురు కిందిస్థాయి అధికారులను ఆయన ఇబ్బంది పెట్టారంటూ.. ఫిర్యాదు కాపీని సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తా, హోంశాఖ, డీవోపీటీకి పంపించారు.

# రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

**అభినందించిన ఖర్గే తదితర నేతలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

రాజ్యసభ సభ్యురాలిగా సోనియా గాందీ ప్రమాణం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌కడ ప్రమాణం చేయించారు. ఇన్నాళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ తరవాత ఆమెని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎంపిక చేసింది. 77 ఏళ్ల వయసులో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం కష్టమని భావించిన ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. యూపీలోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ ఎంపీగా ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్‌కి ఈ నియోజకవర్గం కంచుకోటలాంటిది. అయితే...ఈ సారి ఇక్కడ ఎవరిని బరిలోకి దింపాలన్న తర్జనభర్జన కొనసాగుతోంది. కాంగ్రెస్‌కి సొంతమైన ఈ నియోజకవర్గంలో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్‌కి వచ్చిన ఒకే ఒక సీటు రాయ్‌బరేలి మాత్రమే. ఇప్పుడు అది కూడా దక్కకుండా పోతుందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోనియా ప్రమాణ స్వీకారంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఆమె కొత్త ప్రయాణం సాఫీగా సాగిపోవాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు. పార్టీ పార్లమెంటరీ వ్యవహారాల గురించి ఆమె విలువైన సలహాలు ఇస్తారని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. లోక్‌సభ సభ్యురాలిగా దాదాపు 25 ఏళ్ల పాటు సేవలందించినట్టు గుర్తు చేశారు.

# రాజ్యసభ సభ్యునిగా వద్దిరాజు ప్రమాణం

**న్యూఢిల్లీ, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

రాజ్యసభ సభ్యులుగా రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర గురువారం ప్రమాణస్వీకారం చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం ఉదయం ఆయన చేత ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ధనఖర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్, రాజ్యసభ సభ్యులు పలువురు రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇనుగుర్తి గ్రామంలో 1964 మార్చి 22న జన్మించిన వద్దిరాజు.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వరంగల్ ఈస్ట్ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. గతంలో బండ ప్రకాశ్ రాజ్యసభకు రాజీనామా చేయడం వల్ల ఖాళీ అయిన రాజ్యసభ సీటు వద్దిరాజును వరించిన విషయం తెలిసిందే. 2022 మే 24న ఈ పదవికి ఎన్నికైన వద్దిరాజు కేవలం రెండేండ్లే ఎంపీగా కొనసాగారు. ఇటీవలే వద్దిరాజు పదవీకాలం పూర్తవడంతో ఆయనకు మరోసారి కేసీఆర్ అవకాశం కల్పించారు.

# రాహుల్ ఆస్తుల విలువ 20కోట్లు

- సొంత ఇల్లు, వాహనం లేదని అఫిడవిట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్4(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ సీనియర్ రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. బుధవారం ఆయన నామినేషన్‌తో పాటు ఆఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ దాఖలు చేశారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ.20 కోట్లు. సొంత వాహనం,ప్లాట్ లేవని ఆ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఈ రూ.20 కోట్లలో చరాస్తులు రూ.9.24 కోట్లు. ఇందులో రూ.55 వేల నగదు, రూ.26.25 లక్షల బ్యాంకు డిపాజిట్‌లు, బాండ్‌లు, షేర్‌ల విలువ రూ.4.33 కోట్లు, మ్యూచ్యువల్ ఫండ్స్ విలువ రూ.3.81 కోట్లు, రూ.15.21 లక్షల విలువైన గోల్డ్ బాండ్స్, రూ.4.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలున్నట్టు అఫిడవిట్‌లో రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఇక స్థిరాస్తుల విషయానికొస్తే...వీటి విలువ రూ.11.15 కోట్లుగా ఉంది. ఢిల్లీలోని మెహరౌలీలో వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని రాహుల్‌తో పాటు ప్రియాంక గాంధీ కలిసి కొనుగోలు చేశారు. గురుగావ్‌లో సొంతగా ఆఫీస్ ఉందని అఫిడవిట్‌లో తెలిపారు. ప్రస్తుతం ఈ భూమి విలువ రూ.9 కోట్లుగా ఉంది. అయితే...ఈ భూమి వారసత్వంగా వచ్చినట్టు వివరించారు. తనపై ఉన్న పోలీస్ కేసుల గురించీ అందులో ప్రస్తావించారు. ఇందులో ఓ పోక్సో కేసు కూడా ఉంది. సోషల్ మీడియాలో అత్యాచార బాధితారులి కుటుంబ సభ్యుల వివరాలు బయట పెట్టినందుకు ఈ కేసు నమోదైంది. బీజేపీ నేతలు వేసిన పరువు నష్టం దావా కేసులూ ఆయనపై ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాహుల్ గాంధీ వయనాడ్ నుంచే పోటీ చేసి గెలుపొందారు. ఈ సారి ఆయనకు పోటీగా సీపీఐ నేత అన్నీ రాజా, బీజేపీ చీఫ్ కే సురేంద్రన్ బరిలోకి దిగారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# నిఖిల్ తాజా చిత్రం 'స్వయంభూ'

**నభానటేశ్ స్టిల్ విడుదల**




టాలీవుడ్ యువ కథానాయకుడు నిఖిల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సంయుక్తా మేనన్ కథనాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ కోసం సంయుక్తా మేనన్ హార్స్ రైడింగ్ కూడా నేర్చుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా సెట్‌లోకి మరో స్టార్ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చింది. ఇప్పటికే నభా నటేష్ ఈ సినిమాలో నటిస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తేలిసిందే. ఇక తాజాగా నభా నటేష్ 'స్వయంభూ' సెట్స్‌లోకి ఎంట్రీ ఇచ్చినట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా నభా సెట్స్‌లోకి అడుగుపెట్టిన వీడియోను ఎక్స్ వేదికగా పంచుకున్నారు. కన్నడ నటి నభానటేష్ (ఔజీశిరజీ ఔజీబిıబర) 'నన్ను దోచుకుందువటే' చిత్రంతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. రామ్‌పోతినేని హీరోగా నటించిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో విజయాన్ని అందుకున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్', 'డిస్కో రాజా', వంటి చిత్రాల్లో నటించిన ఆమె దాదాపు మూడేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్నారు. ఇటీవల టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'స్వయంభూ'చిత్రంలో మరో నాయికగా నభా నటేష్ పేరుని ఖరారు చేశారని వార్తలొచ్చాయి. ఆ వార్తలు నిజమేనంటూ తాజాగా సినిమాలో ఆమె లుక్‌కి సంబంధించిన వీడియోను విడుదల చేసిన చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. యుద్ధ నేపథ్య కథాంశంతో రూపొందుతోన్న ఈ యాక్షన్ డ్రామాలో నిఖిల్ ఓ యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇందుకోసం ఆయన మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీ తదితర విద్యల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతమందిస్తుండగా.. మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్. స్వయంభు చిత్రానికి కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## నేడు విడుదలవుతున్న ఫ్యామిలీ స్టార్




టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాళ్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. ఈ మూవీ 150 నిమిషాలు ఉన్నట్లు చిత్రయూనిట్ వెల్లడించారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. 150 నిమిషాల సంపూర్ణ వినోదాన్ని అందించడానికి 'ఫ్యామిలీ స్టార్' రేపు మీ ముందుకు వస్తున్నాడు. అంటూ మేకర్స్ రాసుకోచ్చారు. మరోవైపు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ కూడా స్టార్ట్ అయినట్లు ప్రకటించింది. ఇక ఈ సినిమాలో రష్మిక మందన్న అతిథి పాత్రలో నటించగా, దివ్యాంశ కౌశిక్ ఒక ముఖ్యమైన పాత్రను పోషించింది. దిల్ రాజు ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తున్నారు.

# అసూయ పుట్టిస్తున్న అనసూయ ఫోటోలు




అనసూయ ఏమి చేసినా వైరల్ అవుతూ ఉంటుంది. ఏదైనా మాట్లాడినా లేక ఫోటో ఏదైనా పెట్టినా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ ఉంటాయి. ఇప్పుడు ఆమె తాజాగా తన ఫోటోలు అభిమానుల కోసం తన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు, అవి వైరల్ అవుతూ వున్నాయి. అనసూయ సామాజిక మాధ్యమాల్లో ఎటువంటి ఫోటో పెట్టినా వైరల్ అవుతూనే ఉంటుంది. అందులోకి కొంచెం అందంగా, గ్లామర్ గా వుండే ఫోటోలు పెడితే ఇంకా చెప్పనక్కరలేదు, అవి ఇంకా వైరల్ అవుతాయి. కొన్ని రోజుల క్రితం అనసూయ ఒక బ్యూటీ సలోన్ ప్రారంభోత్సవానికి వెళ్లారు. అక్కడ సలోన్ ఓపెన్ చేసినప్పుడు ఫోటోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ తరువాత అనసూయ తన ఫోటోలు కూడా కొన్ని తన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. అవి కూడా ఇప్పుడు బాగా వైరల్ అవుతున్నాయి. అలాగే ఈమధ్య ఒక యూట్యూబ్ ఛానెల్ కి ఇంటర్వ్యూ కూడా ఇచ్చిన అనసూయ తన సామాజిక మాధ్యమాల్లో ఎందుకు ఏడుస్తున్న వీడియోస్ పెట్టవలసి వచ్చిందో కూడా వివరణ ఇచ్చారు. అలాగే ఈమధ్యనే ఆమె నటించిన 'రజాకార్' సినిమా విడుదలై పాజిటివ్ రివ్యూస్ తెచ్చుకుంది. అందులో అనసూయ ఒక పాటలో కనిపించడమే కాకుండా, ఆ తరువాత వచ్చిన ఒక గొప్ప సన్నివేశంలో నటించి మెప్పించింది. ఈ సినిమాలో ఆమె పాత్ర నిడివి చాలా చిన్నదే అయినా అనసూయకి పేరు మాత్రం బాగా వచ్చింది. ఇప్పుడు 'పుష్ప 2' సినిమాలో కూడా అనసూయ కనబడబోతోంది. ఇందులో ఒక నెగటివ్ పాత్రలో అనసూయ కనపడుతుంది. 'పుష్ప' మొదటి భాగంలో అనసూయ పాత్ర కన్నా, రెండో పార్టులో ఇంకా ఎక్కువ ఉంటుంది అని అంటున్నారు. సుకుమార్ ఈ సినిమాకి దర్శకుడు, అల్లు అర్జున్ కథానాయకుడు. రష్మిక మందన్న కథానాయిక.

ఆగస్టు 15న ఈ సినిమా విడుదలవుతోంది. ఏప్రిల్ 8న కథానాయకుడు అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుండి ఒక టీజర్ వస్తుంది అని ఈ చిత్ర నిర్వాహకులు ప్రకటించారు, ఈ సినిమా కోసం అర్జున్ అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ టీజర్ లో ఈ సినిమాలో వున్న మిగతా పాత్రలు అంటే అనసూయ, రావు రమేష్, ఫహద్ ఫాజిల్ లను కూడా చూపెడతారా, లేక ఒక్క అల్లు అర్జున్ నే చూపిస్తారా అనేది ఏప్రిల్ 8న తెలుస్తుంది.

## తాప్సీ పెళ్లి వీడియో వైరల్

సెంట్‌గా రకుల్ ప్రీత్ సింగ్ , సోనారిక, మీరా చోప్రా వంటి హీరోయిన్లు పెళ్లి చేసుకుని.. వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. ఇప్పుడు వారి బాటలోనే మరో హీరోయిన్ తాప్సీ కూడా నడిచింది. తాప్సీ సీక్రెట్‌గా తన బాయ్‌ఫ్రెండ్ మథియాస్ బోని పెళ్లాడింది. తాప్సీ- మథియాస్ బోల పెళ్లి మార్చి 23న అతి కొద్ది మంది సన్నిహితుల సమక్షంలో సీక్రెట్‌గా జరిగినట్లుగా తెలుస్తోంది. ఈ పెళ్లికి సంబంధించిన వీడియో ఒకటి ఇప్పుడు లీకైంది. ఈ లీకైన వీడియో సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన వారంతా.. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. 'హ్యాపీ మ్యారీడ్ లైఫ్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వీడియోలో తాప్సీ సంప్రదాయ దుస్తుల్లో, కూలింగ్ గ్లాస్ పెట్టుకుని సరదాగా డ్యాన్స్ చేసుకుంటూ పెళ్లి వేదికపైకి చేరుకోగా.. ఆమె బాయ్ ఫ్రెండ్ మథియాస్ బో ఆమెకు హగ్‌తో స్వాగతం పలికారు. ఆ తర్వాత ఇద్దరూ దండలు మార్చుకొని ఒక్కటయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో బాగా వైరల్ అవుతోంది. మథియాస్ బోతో తాప్సీకి ఎప్పటి నుండో పరిచయం ఉంది. వారి ప్రేమను కుటుంబ సభ్యులు వ్యతిరేకించినట్లుగా అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. ఇంట్లో అందరినీ ఒప్పించే.. తన ప్రియుడిని పెళ్లాడతానని తాప్సీ చెప్పినట్లే.. ఇప్పుడు అందరి సమక్షంలో తన వివాహాన్ని ముగించింది.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com